


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 2 | సెప్టెంబర్ | 2025 | పేజీలు :18


# గుంభనంగా గులాబీలు

## కలకలం రేపిన ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: ఎమ్మెల్సీ , కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లాలో కలకలం రేపాయి. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపి సంతోష్ రావు లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరిద్దరి వల్లే కేసీఆర్ కు అవినీతి మరక పడిదంటూ సంచలన ఆరోపణలు చేశారు మిగతా 2లో..

మరుపురాని మరో జలియన్ వాలా బాగ్ ఘటన

హైదరాబాద్ సంస్థాన విముక్తి సమరంలో చరిత్రకెక్కిన పరకాల పోరు

1974 సెప్టెంబర్ 2న రజాకార్ల తుపాకులకు 15 మంది బలి

అమర వీరుల స్మారకంగా వెలిసిన అమరధామం



# 78 ఏళ్ల రక్త చరిత్ర

పరకాల, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య సంగ్రామం ముగిసి 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం లభించింది. నిజాం పాలనలోని హైదరాబాద్ సంస్థాన ప్రజలకు మాత్రం స్వాతంత్ర్యం లభించలేదు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం బానిస బంధాల విముక్తి కోసం సాగిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాల పోరాటంలో 1947 సెప్టెంబర్ 2 న పరకాల లో జరిగిన హింసాత్మక ఘటనకు 2025 సెప్టెంబర్ 2 నాటికి 78 ఏళ్లు పూర్తయ్యాయి. హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయాలని విలీనోద్యమం ఉధృతం చేశారు. ఈ సందర్భంగా 2 సెప్టెంబర్ 1947 రోజున పరకాల తాలుకా లోని అనేక గ్రామాలకు చెందిన నాలుగు వేల మంది ప్రజలు తివర్ణ పతాకాలతో ఊరేగింపు జరుపుతుండగా నిజాం మిలిటరీ పోలీసులు మూకుమ్మడి తుపాకి కాల్పుల వర్షం కురిపించడంతో ఊరేగింపు లో ఉన్న 15 మంది దేశ భక్తులు , స్వాతంత్ర సమరయోధులు రక్త తర్పణం చేసి అక్కడికక్కడే ప్రాణ త్యాగం చేశారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే నిజాం మిలిటరీ పోలీసులు రాజాకార్లు మిగతా 2లో..



## కలెక్టర్ గారు మా పల్లెకు దారేది?

2 లో

చినుకు పడితే చిత్తడే

ఎదైనా ప్రమాదం జరిగితే అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి

గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్య విధానమే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది

పంగిడిపల్లి మాజీ సర్పంచ్ చేలికే శ్రీనివాస్

అంబేద్కర్ కూడలి లో పంగిడిపల్లి గ్రామానికి రోడ్డు వేయాలని పెద్ద ఎత్తున ఆందోళన

కలెక్టర్ వచ్చే వరకు ఇక్కడ నుండి వెళ్ళేది లేదు అంటూ రోడ్డుపై బైఠాయించిన ప్రజలు

## యూరియా టోకెన్ల కోసం భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతులు

ఆదివారం అర్ధరాత్రి నుంచే నిరీక్షణ... బారికేడ్ల ఏర్పాటు.. పోలీసుల భారీ బందోబస్తు

ప్రధాన రహదారిపై బైఠాయించి రైతుల రాస్తారోకో



3 లో

## కోట గుళ్ళ గణపేశ్వరుడికి కరెన్సీ మాలల అలంకరణ



## సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక లౌంజ్ ప్రారంభం



2 లో

## అఖిల భారత కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సదస్సుకు నగర మేయర్

కర్నాల్ లో నేడు, రేపు వార్షిక సర్వసభ్య సమావేశం



# కలెక్టర్ గారు మా పల్లెకు దారేది?

### మా పోరాటాన్ని ఆపొద్దు అంటూ అక్కడకి వచ్చిన పోలీసుల కాళ్లపై పడిన గ్రామస్తులు

### రోడ్డు విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్న ఎమ్మార్వో సురేష్, ఎంపీడీవో గుండె బాబు

### ఎమ్మార్వో, ఎంపీడీవో హామీ తో నిరసనను విరమించుకున్న గ్రామస్తులు

కమలాపూర్ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామస్తులు గ్రామానికి రోడ్డు లేక నరకయాతన అనుభవిస్తున్నారు. హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ వాహనాల రాకపోకలతో రోడ్డు అంత గుంతలు గుంతలుగా మారింది. ఈ క్రమంలో గత ప్రభుత్వం చిన్నగా ఉన్న రోడ్డును వెడల్పు చేసి వేయాలని చేసే ప్రయత్నంలో రోడ్డు కి ఇరువైపులా ఉన్న రైతులు మా భూములను కోల్పోవాల్సి వస్తుందని హై కోర్టు ను ఆశ్రయించారు. దీంతో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. వానాకాలం వస్తె బురద తో,ఎండాకాలం వస్తె దుమ్ము తో పంగిడిపల్లి గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఎదైనా ప్రమాదం సంభవిస్తే 108 వాహనం రాలేని పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్ళాలంటే నడకనే శరణ్యంగా మారింది. ఆటో లో వెళ్లంటే వంగపల్లి గ్రామం మీదుగా కమలాపూర్ రావాల్సి రావడంతో 30 రూపాయల ఛార్జి తీసుకోవడం తో బయటకు రాలేని పరిస్థితిలో ఆ గ్రామస్తులు ఉన్నారు. ఆ గ్రామానికి బస్సు సౌకర్యంగా కూడా లేని దుస్థితి దాపురించింది. అనేక సార్లు మండల అధికారులు దృష్టికి జిల్లా అధికారుల





దృష్టికి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. దీంతో ఆగ్రహించిన పల్లె ప్రజలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. పోలీసులను చూసిన గ్రామస్తులు మా నిరసనకు అడ్డు రావద్దని వారి కాళ్ళ మిద పడ్డారు. ఎన్నో ఏండ్లుగా సరైన రోడ్డు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా ఉద్యమం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లాలని మా సమస్య పరిష్కారం కావాలంటే కలెక్టర్ రావాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన మరింత ఉధృతం అవుతున్న తరుణంలో మండల తహసిల్దార్ సురేష్, ఎంపీడీవో గుండె బాబు అక్కడికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సమస్యను వీలైనంత త్వరలోనే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని ఆందోళన విరమించాలని కోరడంతో గ్రామస్తులు శాంతించారు. అనంతరం పంగిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చేలికే శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామానికి వెళ్లడానికి సరైన రోడ్డు లేక ఉద్యోగాలకు వెళ్ళే వారికి ఎదైనా అవసరం మిద మండలానికి వెళ్ళే ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ వాహనాల రాకపోకలతో ఎక్కడ రోడ్డు ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. హెచ్.పీ గ్యాస్ ప్లాంట్ వాహనాల తోనే రోడ్డు పాడవుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య తీరునే ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం కూడా మా పల్లె ప్రజల ఆవేదనను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన స్నేహ శబరిష్ తొలిసారి కమలాపూర్ మండలానికి వచ్చిన తరుణంలో గ్రామస్తులం అందరం కలిసి కలెక్టర్ ను పంగిడిపల్లి గ్రామానికి వెళ్ళే మార్గాన్ని చూపెట్టడానికి తీసుకువెళ్ళిన సమయంలో ఆ రోడ్డు ను చూసి మధ్య లోనే వాహనం తిప్పుకుని వెళ్లిపోయిన పరిస్థితి వచ్చిందన్నారు. రోడ్డును చూసిన కలెక్టర్ ఇప్పటి వరకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి పంగిడిపల్లి గ్రామానికి రోడ్డు వేసేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## 78 ఏళ్ల రక్త చరిత్ర

మొదటి పేజీ తరువాయి..

గ్రామాల పై పడి దాడులు నిర్వహించారు. రంగాపురంలో జరిగిన దాడితో అనేక మందని చిత్ర హింసలకు గురి చేశారు. గ్రామం లోని వందలాది మందిని చావడి , దేవాలయం దగ్గరకు పిలిపించి జతలు జతలుగా చేతులు కట్టేసి వేప చెట్టుకు వేలాడదీసి ఆ గ్రామానికి చెందిన ముగ్గురు దేశ భక్తులను తుపాకులతో కాల్చి చంపారు. ఆ కాల్పుల్లో రంగాపురం గ్రామానికి చెందిన ఆకుతోట మల్లయ్య , వర్థిల్లి వీరయ్య, రాజు మహమ్మద్ అనే ముగ్గురు అమరులయ్యారు. వీరి స్మృతికి చిన్నంగా నేడు పరకాల అమర వీరుల మైదానములో ఏర్పాటు చేసిన అమరుల శిలాఫలకానికి పూలమాలలు వేసి నివాళులర్పించేందుకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావలసిందిగాపరకాల స్వాతంత్ర సమర యోధుల వారుసుల సంఘం విజ్ఞప్తి చేసింది.

## గుంభనంగా గులాబీలు

మొదటి పేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో ఆ పార్టీ శ్రేణుల్లో గందర గోళం నెలకొంది. ఏ విధంగా స్పందించాలో తెలియని శ్రేణులు గుంభనంగా ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపోర్టు పై ప్రభుత్వం సిబిఐ దర్యాప్తు ఆదేశాల నేపథ్యంలో ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. నాపై కుట్రలు చేసినా సహించా కేసీఆర్ పై ఆరోపణలు తట్టుకోలేకపోతున్నా అంటూ కవిత భావోద్వేగానికి గురి అయ్యారు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో గులాబి శ్రేణులు గుంభనంగా ఉన్నాయి.

## సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక లౌంజ్ ప్రారంభం





హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపిని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గది (లౌంజ్)ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ సోమవా రం ప్రారంభించారు.సందర్శకులకు సౌకర్యవంతమైన వాతావ రణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇం దులో కూర్చునే సౌకర్యాలు, త్రాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు పోలీస్ కార్యాలయానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉం డేందుకు ఈ లౌంజ్ ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యం కల్పించడం మా ప్రాధాన్యత అని అన్నారు. కార్యక్రమంలో అదనపు డీసీపీ లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిల భారత కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సదస్సు కు నగర మేయర్

### కర్నాల్ లో నేడు, రేపు వార్షిక సర్వసభ్య సమావేశం



వరంగల్ టౌన్, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ (53వ వార్షిక సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 2,3 వ తేదీలలో కర్నాల్ (హర్యానా)లో జరుగనున్న నేపథ్యం లో అట్టి సదస్సుకు నగరం నుండి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ ఆహ్వానం అందిన తరుణం లో నగర మేయర్ గుండు సుధారాణి సదస్సులో పాల్గొనడానికి సోమవారం బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భం గా ఎజెండా అంశాల్లో భాగం గా మంగళ వారం (నేడు) 52వ వార్షిక జనరల్ బాడీ సమావేశం అంశాల(బుర్హాన్పూర్ - మధ్యప్రదేశ్ లో జరిగిన) ఆమోదం,నిర్ధారణ తో పాటు వివిధ రాష్ట్రాలలో మున్సిపల్ పనుల స్థితి గతులు, మేయర్ల మండలి సభ్యత్వ రుసుముపై చర్చ ,2024-25 ఆర్థిక సంవత్సరానికి సవరించిన ఆదాయ,వ్యయ బడ్జెట్ ఆమోదం,మేయర్ల మండలి కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించనున్నారు.




## ప్రభుత్వ మెడికల్,నర్సింగ్ కాలేజ్ నూతన భవనాలను ప్రారంభించనున్న మంత్రులు

మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, సెప్టెంబర్ 1,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ నూతన భవనాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పరిశీలించారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండ సురేఖ ఎమ్మెల్యేలు ఎంపీలు హాజరుకానున్నారు. నూతన భవనాల పరిశీలనలో ఆర్డీవో కృష్ణవేణి,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ లకావత్ వెంకట్, డాక్టర్ శ్రీనివాస్, ఆర్అండ్బి ఈఈ భీమ్లా నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్1, మేజర్ న్యూస్ (సూర్య): ప్రజలు గ్రీవిన్స్ లో పలు సమస్యలపై చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అధికారులకు ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామంకు చెందిన కొండ యాకమ్మ తన ఆధార్ కార్డు నెంబర్ ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తప్పుగా పడినదని సవరణ చేయాలని కోరారు.సీరోలు మండలం కాంపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి రవి తను మన ఊరు - మన బడి క్రింద రెండు సంవత్సరాల క్రితం ఎలక్ట్రికల్ పని చేసినానని అట్టి పనికి సంబంధించి ఇప్పటివరకు ఎం.బి రికార్డు కాలేదని కావున అట్టి పనిని ఎంక్వరీ చేసి అట్టి పనిని ఎం.బి లో రికార్డ్ చేయగలరని కోరారు.నెల్లికుదురు మండలం నైనాల





గ్రామానికి చెందిన నాయిని శ్రీపాల్ రెడ్డి తను దీర్ఘకాలిక జబ్బుతో బాధపడుతున్నానని, తనకు వృద్ధ్యాప్య పించను ఇప్పించగలరని కోరారు. తొర్రూరు మండలం బంజార నగర్ కు చెందిన దారావత్ శ్రీను నాయక్ తన తండ్రి పేరు మీద ఉన్న ఇంటి నెంబర్ ను తన పేరు మీదకు మార్చాలని కోరారు.వివిధ సమస్యలతో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించి(133) దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారానికి ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి సీఈఓ పురుషోత్తం, డి.ఆర్.డి.ఓ మధుసూధనరాజు,డి.సి.ఓ వేంకటేశ్వర్లు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, బి.సి మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, సర్వే ల్యాండ్ అధికారి నరసింహ మూర్తి, డి.పి.ఓ హరిప్రసాద్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం, జిల్లా ఉపాధి అధికారి రజిత, మెప్మా అధికారి విజయ, ఎల్.డి.యం యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్,, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరియా టోకెన్ల కోసం భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతులు

### ఆదివారం అర్ధరాత్రి నుంచే నిరీక్షణ

### బారికేడ్ల ఏర్పాటు.. పోలీసుల భారీ బందోబస్తు

### ప్రధాన రహదారిపై బైఠాయించి రైతుల రాస్తారోకో



కేసముద్రం,సెప్టెంబర్ 1: కేసముద్రం రైతు వేదిక వద్ద సోమవారం ఉదయం 9.00 గంటలకు మండల వ్యాప్తంగా ఉన్న రైతులకు యూరియా పంపిణీ కోసం టోకెన్ల జారీ ప్రక్రియ ఏర్పాటు చేయగా ఆదివారం అర్ధరాత్రి నుంచే రైతులు భారీ సంఖ్యలో టోకెన్ల జారి కేంద్రం వద్దకు చేరుకున్నారు.రైతులు వరుస క్రమంలో వెళ్లి టోకెన్లు తీసుకునేందుకు భారీ కేడ్లు సైతం ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి నుండి వర్షం కురిసినప్పటికీ రైతులు వర్షంలోనే టోకెన్ల కోసం నిరీక్షించారు. మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న ఉదయం రైతు వేదిక వద్దకు చేరుకోగానే టోకెన్ల కోసం రైతులు తోపులాడుకోవడంతో బారీ కెడ్లు సైతం విరిగిపోయి ఒకరిపై ఒకరు పడగా పలువురికి గాయాలయ్యాయి. యూరియా టోకెన్ల పంపిణీ కేంద్రం వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాలేదు. అదేవిధంగా చాలామంది రైతులు రైతు వేదిక భవనం ఎక్కి టోకెన్ల కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. 460 మంది రైతులకు ఒక్కొక్క బస్తా చొప్పున టోకెన్లు జారీ చేసి ఆయా గ్రామాల పరిధిలోని సొసైటీ కేంద్రం ద్వారా యూరియా పొందడానికి చర్యలు తీసుకున్నారు. చాలామంది రైతులకు టోకెన్లు లభించక పోవడంతో కేసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద కేసముద్రం,తొర్రూరు ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.





# తొర్రూర్ లో ఘనంగా ఎల్ఐసి 69వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తొర్రూర్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): 1956 సెప్టెంబర్ 1వ తేదీన భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి) ఆవిర్భావం సందర్భంగా భారత ప్రభుత్వం 5 కోట్లు పెట్టుబడి (మూలధనం)తో మొదలైన సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఐదు శాతం భారతీయ జీవిత భీమా సంస్థ (ఎల్ఐసి)7324.34 కోట్లు డివిడెండ్ అందజేసిన ఘనత ఎల్ఐసి దేనని తొర్రూర్ బ్రాంచ్ మేనేజర్ భూక్య సోములు అన్నారు. సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి 69 వ ఆవిర్భావ వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 28 కోట్ల మంది పాలసీదారులు, 14,85,000 మంది మంది ఏజెంట్లతో , 2048 పైచిలుకు బ్రాంచ్ లతో ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని తెలిపారు. 56 లక్షల కోట్ల స్థిరాస్తులు, 48 లక్షల కోట్ల లైఫ్ ఫండ్ కలిగి భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిందని కొనియాడారు. భారతదేశంలో ఏకైక ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి అని తెలిపారు. ఈ కార్య క్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్, డెవలప్మెంట్ ఆఫీసర్లు ధరావత్ శంకర్, ఉపేంద్ర నరసింహారావు, కళ్యాణ్, శివశంకర్ లతో పాటు లియాఫీ1964 బ్రాంచ్ సెక్రటరీ పాశం రమేష్,ఉపాధ్యక్షులు బాణాల బిక్షపతి , సీనియర్ ఏజెంట్లు రేగూరి వెంకన్న,ఎల్ల గౌడ్, వెంకటేశ్వర్లు, రాంబాబు, రాజ్ కుమార్ ,హరికృష్ణ, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, మహిపాల్ రెడ్డి, నాగేశ్వరరావు సోమన్న స్వాతి సిబ్బంది యాకుబ్ పాషా,పాషా తదితరులు పాల్గొన్నారు.



# కోట గుళ్ళ గణపేశ్వరుడికి కరెన్సీ మాలల అలంకరణ

గణపురం సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి వినాయక చవితి నవరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని నూతన కరెన్సీ మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి ఏడు వినాయక నవరాత్రులను పురస్కరించుకొని కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కరెన్సీ మాలలతో అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తుంది. గణపతి నవరాత్రుల తో పాటు సోమవారం పర్వదినం కావడంతో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి కరెన్సీ మాలలతో అలంకరించిన గణపేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# గణనాథుని వేడుకల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

### మహిళా మణులకు చీరల పంపిణీ



తొర్రూరు సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : పట్టణంలోని 14వ వార్డులో వినాయక చవితి సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొని స్థానికంగా ప్రతిష్ఠించిన పలు వినాయక విగ్రహాలను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం వార్డులోని మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. సోమవారం ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని ఆమె అన్నారు. ఈ సంవత్సరం గణనాథుడు నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు సకల సౌభాగ్యాలు అందించి పాడిపంటలను కాపాడి ఇలా పాపాలను చల్లంగా చూడాలని గణపతిని ఆమె వేడుకున్నారు. అనంతరం భక్త జనాన్ని ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని ఆమె భరోసా ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.





## రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ను మర్యాద పూర్వకంగా

### కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్: జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య వరంగల్ ఎన్ఐటి కు చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నుండి ఎన్ఐటి వద్దకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య, సభ్యులతో జిల్లా కలెక్టర్, అధికారులు సమావేశమయ్యారు.

## శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్ లో సర్వేయర్ గా శిక్షణ పొంది అర్హత సాధించిన సర్వేయర్లకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ శాఖ ఆధ్వర్యంలో ధ్రువీకరణ పత్రాలు అదనపు కలెక్టర్ లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన సర్వేయర్లు క్షేత్ర స్థాయిలో పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ శ్రీకాంత్, సర్వే శాఖ ఎడి మన్యం కొండ , సర్వేయర్లు పాల్గొన్నారు.


# ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 50 ఫిర్యాదులు: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 50 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్య లను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావుకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 50 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 9, భూ సమస్యలు 8, ఉపాధి కల్పనకు 5, పెన్షన్ 5, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి పరివాహక మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా పారుతున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ఈ నెల 6 తేదీ వరకు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టరాదని అన్నారు. జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమ



త్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని కోరారు. వర్షాకాలం, వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నేడు ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జిల్లా కి రాక

### మంత్రి చేతుల మీదుగా సిటీ స్కాన్ ప్రారంభోత్సవం

### ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్స అందించే క్రమంలో ఉచితంగా సిటీ స్కాన్ సేవలు కూడా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో నేటి నుండి అందుబాటులోకి రానున్నాయి. ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమంశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదగా మంగళవారం సాయంత్రం 4.30గంటలకు సిటీ స్కాన్ ప్రారంభోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో





ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో జరుగుతున్న ఏర్పాట్లను సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తో కలిసి దగ్గరుండి పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిటీ స్కాన్ ప్రారంభో త్సవం సజావుగా జరగాలని, ఆసుపత్రి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలన్నారు. వివిధ విభాగాల సిబ్బంది కి విధులను కేటాయించి సిటీ స్కాన్ ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు కార్యక్రమం లో ఆర్డీఓ గోపీరామ్, సూపరింటెండెంట్ జిల్లా వైద్య శాఖ అధికారి, వివిధ విభాగాలకు చెందిన డాక్టర్ లు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై సోమవారం డా బిఆర్ అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్. నిర్వహించగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వివిధ విభాగాల ఉన్నతాధికారులు. పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే.లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరదల నేపథ్యంలో ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.







## ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్: ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 70 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కోసం ఇచ్చిన ప్రతి దరఖాస్తును నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖాధికారులు జాగ్రత్తగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియచేస్తూ దరఖాస్తులు ఇస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు చేసిన వినతులను కేవలం నమోదు చేయడం కాకుండా వాటిని శాశ్వత పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దరఖాస్తులు పరిష్కారం కాకుండా ఎక్కువకాలం పెండింగ్లో ఉంచితే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం, అవసరమైన సమాచారం ప్రజలకు అందించడం, సమస్య పరిష్కారం దిశగా స్పష్టమైన రిపోర్టులు సమర్పించడం ప్రతి అధికారి బాధ్యతని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసిన వారి నుండి నిధులు రికవరీ చేయాలి

### హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఐజేయూ, ప్రెస్ క్లబ్ నాయకుల మెమోరాండం




హనుమకొండ , సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నిధులు దుర్వినియోగం చేసి కేసులు ఎదుర్కొంటున్న పూర్వ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుపై చట్టపరమైన చర్యలు తీసుకుని నిధులు రికవరీ అయ్యేలా చూడాలని ప్రెస్ క్లబ్ కు అట్టి నిధులు జమచేయించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ), గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు వారు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెండెం వేణుమాధవ్, కంకణాల సంతోష్, రాష్ట్ర హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, జర్నలిస్టులు కోల్ల కృష్ణకుమార్ రెడ్డి, నాగరాజు, బండారి ప్రమోద్, సర్వేశ్వర్, సిద్దోజు రాకేష్, రవి, తదితరులు ఉన్నారు. ప్రెస్ క్లబ్ నిధులను దుర్వినియోగం చేసిన తుమ్మ శ్రీధర్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లుతో సామరస్య పూర్వకంగా పలుమార్లు సమావేశాలను అన్ని యూనియన్ల బాధ్యులు, క్లబ్ బాధ్యులతో కలసి ఉమ్మడిగా నిర్వహించిన వారు పెడచెవిన పెట్టడంతో వారిపై చట్టపరమైన చర్యలకు ఆ సమావేశం సిఫార్సు చేసిందని, ఆ నిర్ణయాలను వారు ధిక్కరించటంతో విధిలేని పరిస్థితుల్లో సుబేదారి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందని వివరించారు. అట్టి ఫిర్యాదుపై సుబేదారి పీఎస్ లో ఎఫ్ఐఆర్ నెంబర్ 206/2024 కేసు నమోదైందని తెలిపారు. ఆ కేసు విషయంలో చొరవ తీసుకుని వారి నుండి నిధుల రికవరీ అయ్యేలా చూసి క్లబ్ కు జమచేయించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నాటికి క్లబ్ లో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు నిర్ణయించామని కలెక్టర్ కు వివరించారు. తక్షణమే నిధులు రికవరీ చేయించాలని వారు కోరారు.

# ఇండ్లలోకి వరద నీరు

### తడిసిన వంట సామాగ్రి, ఎలక్ట్రానికి వస్తువులు

మంగపేట, సెప్టెంబర్ 1, సూర్య (మేజర్ న్యూస్):ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని రమణక్కపేట, రాజుపేట గ్రామాలకి వరద నీరు చేరుకుంది. తెల్లవారుజామున సుమారు గంట పాటు వర్షం పడటంతో ఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారిపైకి నీళ్లు ఎక్కి పారాయి. రమణక్కపేట సిఎస్ ఐ చర్చి కాలనీలోకి గుట్ట వరద మరియు నర్సింహాసాగర్ ప్రాజెక్టు కాలువ నీళ్లు రావడంతో మోకాళ్ళ లోతు వరకు ఇండ్లలోకి వరద వచ్చి ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వంట సామాగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా వరద నీళ్ల కారణంగా తడిసిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతీ ఏటా ఇదే పరిస్థితి నెలకొంటుందని అధికారులు స్పందించి సైడ్ కాల్వలు తీయాలని కోరారు.





### -పరిశీలించిన ఎంఆర్ ఓ

వర్షం కారణంగా వరద నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎంఆర్ ఓ తోట రవీందర్ హుటాహుటిన రమణక్కపేట చర్చికాలనికి చేరుకొని, పరిశీలించారు. వరదకు సంబందించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మాట్లాడి పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి వసతులు కల్పిస్తామని వారికి వివరించారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు జాగ్రతలు పాటించాలని సూచించారు. ఏదైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి తదితరులు పాల్గొన్నారు.



## జానపద నృత్యంలో జిల్లా ప్రధాన స్థానాన్ని కైవసం చేసుకున్న కేజీబీవీ విద్యార్థులు

చెన్నారావుపేట సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య : సోమవారం నిర్వహించినటువంటి జిల్లా స్థాయి కళా ఉత్సవ పోటీల్లో కేజీబీవీ చెన్నారావుపేట విద్యార్థులు జానపద నృత్యంలో జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు . ఇంతటి ఘన విజయాన్ని సాధించడానికి కృషి చేసిన గైడ్ టీచర్ ఎ. తేజస్విని ని మరియు విద్యార్థినులు వైష్ణవి,సిరివల్లి, హాసిని, అపర్ణ, అంకిత, సింధు, నందిని, పవిత్ర,యశశ్రీ, ఐశ్వర్యలను పాఠశాల ప్రత్యేక అధికారిని మెట్టుపల్లి జ్యోతి తో పాటు ఉపాధ్యాయుల బృందం అభినందించారు .

## రైతులకు సరిపడ యురియా అందించాలి

### తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు



తాడ్వాయి సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : రైతులకు యూరియా కొరత లేకుండా సరిపడా యూరియా అందించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు అన్నారు. సోమవారం అయినా మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయం కోసం రైతులను ఆగం చేస్తున్నారని అన్నారు.రైతు సహకార సంఘాలు,ఫర్టిలైజర్స్ షాపులలో నిబంధనల పేరుతో రైతులకు యూరియా బస్తాలను కోత విధించడం సరికాదని యూరియా దొరకక రైతాంగం ఎంతో నష్టపోతున్నారని ప్రస్తుతం వరి, పత్తి రైతులకు యూరియాతో ఎంతో అవసరం ఉందని ప్రభుత్వం యూరియా కొరత లేకుండా చూడాలని అన్నారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులకు యూరియా కష్టాలను తీర్చాలని యూరియా వస్తుందని వారం రోజుల నుంచి ప్రచారం చేస్తున్నారు.తప్ప యూరియా మాత్రం సరిపడా రావడం లేదని ఆయన అన్నారు.

## మహేందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



గణపురం రూరల్ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామానికి చెందిన మారేపల్లి మహేందర్ రెడ్డిని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి , మాజీ ఉప సర్పంచ్ పల్లెబోయిన సదయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# ఆర్టీవో ఈ చలాన్ పేరుతో సైబర్ వల


**ఏపీకే ఫైళ్లతో వల వేస్తున్న సైబర్ నేరగాళ్ళు**

**గీసుగొండలో సైబర్ మోసానికి ఓ వ్యక్తి బ్యాంకు ఖాతా నుండి రూ.81 వేలు మాయం**

**ప్రమాదకర ఫైల్స్,ఎలాంటి లింక్స్ ఓపెన్ చేయొద్దు**

**మోసపోయిన గంట లోపే1930 నంబర్ కి కాల్ చేయాలి**

**గీసుగొండ సీఐ - ఏ.మహేందర్**




గీసుగొండ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): సైబర్ మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొబైల్ కు వచ్చిన లింక్స్ క్లిక్ చేయొద్దని గీసుగొండ సీఐ ఏ.మహేందర్ హెచ్చరించారు.సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. నేరగాళ్లు తమ పంథా మార్చుకుంటు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు.'ఆర్టీవో ట్రాఫిక్ చలాన్' పేరుతో అమాయకు లకు ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్ (ఏపీకే) ఫైళ్లను పంపి మోసగిస్తున్నారు. ఇలాంటి ప్రమాదకరమైన ఏపీకే ఫైళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.తాజాగా గీసుగొండ మండలంలో సైబర్ మోసానికి ఓ వ్యక్తి రూ.81వేలు పోగొట్టుకున్నాడు.బాధితుడు రాగిరి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీవో ట్రాఫిక్ చలాన్ ఏపీకే' పేరుతో తన మొబైల్ కి లింకు రావడంతో క్లిక్ చేశానని,వెంటనే తన ఖాతా నుండి



రూ.25 వేలు చొప్పున 3 దాపాలుగా డబ్బులు పోయినట్లు సందేశం వచ్చిందని,మరోసారి రూ.6500 ఖాతా నుండి డబ్బులు పోయినట్లు మెసేజ్ వచ్చిందన్నారు.వెంటనే గీసుగొండ పోలీసులకు పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇదే విషయమై సీఐ ఏ.మహేందర్ ను వివరణ కోరగా సైబర్ మోసానికి సంబంధించిన పిర్యాదు వచ్చిందని తెలిపారు.బ్యాంకు,ఓటీపీల వివరాలు ఎవరికీ చెప్పొద్దని,ఎలాంటి లింకులను క్లిక్ చేయొద్దని హెచ్చరించారు.క్లిక్ చేసిన వెంటనే ఫోన్ పనిచేయదని,డబ్బులు కోల్పోవాల్సి వస్తుందని,మన ప్రమేయం లేకుండానే ఆ లింకు మన కాంటాకట్స్ లిస్టులో ఉన్న వారందరికీ వెళ్తుందని తెలిపారు.ఇప్పటికే ఈ ఏపీకే ఫైళ్ల ద్వారా ఎంతోమంది ఆర్థికంగా నష్టపోయారని తెలిపారు.ఇలాంటి నేరాల వల్ల ఎవరైనా మోసపోతే వెంటనే గంట లోపే(గోల్డెన్ హవర్)1930 కాల్ చేస్తే పోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.లేదా డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యూ.సైబర్ క్రైమ్.జీవోవి.ఇన్ లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# బండారుపల్లి రాళ్లవాగు బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేపట్టాలి

**ఆర్టీసీ బస్సు సర్వీసును యధావిధిగా కొనసాగించాలి**

**గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతి పత్రం**

ములుగు, సూర్యప్రతినిధి సెప్టెంబర్ 1 (మేజర్ న్యూస్): ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి శివారులో గల రాళ్లవాగు బ్రిడ్జిని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి ఆర్టీసీ బస్సు యధావిధిగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవీందర్ జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం ములుగు కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో ఆర్టీసీ సేవలను కొనసాగించాలని కోరుతూ కలెక్టర్ దివాకర టిఎస్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కలువల రవీందర్ మాట్లాడుతూ ములుగు నుండి బండారుపల్లి బుద్ధారం మీదుగా పరకాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులో ప్రతిరోజు వందలాదిమంది తమ గమ్యస్థానాలకు చేరుకుంటారని రాళ్లవాగు వద్ద నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఆర్టీసీ సర్వీసులను రద్దు చేశారన్నారు దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఇదే అదనుగా ప్రైవేటు వాహనాలు దోచుకుంటున్నారని తెలిపారు ప్రస్తుతం బ్రిడ్జి పైనుంచి బస్సులు నడిచే పరిస్థితి లేకపోవడంతో పరకాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులను వెంకటాపూర్ మండలం నర్సాపూర్ వరకే తీసుకువచ్చి ప్రయాణికులను వదిలి వెళ్తున్నారని, ములుగు వైపు వచ్చే ప్రయాణికులు,



చిరు వ్యాపారులు, రైతులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బ్రిడ్జి మరమ్మతులు పూర్తిస్థాయిలో చేపట్టి ఆర్టీసీ బస్సులను యధావిధిగా నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు పులియాల తిరుపతి, కమిటీ సభ్యుడు ఎట్టవేణి రాము తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థిని జ్ఞాపకార్థం అన్నదానం



## మొదటి వర్ధంతి సందర్భంగా నివాళులు

గణపురం రూరల్ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: మోడల్ పాఠశాల పూర్వ విద్యార్థిని కట్కూరి అశ్విని జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ రాధిక దంపతులు సోమవారం మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విడిది నేని అశోక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య, పింగిలి సాధన్ రెడ్డి సుంకరి సుధాకర్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఓరుగంటి కృష్ణ గౌడ్ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ తిరుపతి ఓదాకర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్ని గుండంగా మారుతుంది



**బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య**

స్టేషన్ ఘనపూర్,సెప్టెంబర్ 01,మేజర్ న్యూస్(సూర్య): కెసిఆర్ పై కక్ష కట్టి అరెస్టు చేసి జైలుకు పంపాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య మండిపడ్డారు. కాలేశ్వరంపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో నల్ల జెండాలతో బిఆర్ఎస్ నాయకులు సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించారు.స్థానిక పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కెసిఆర్ ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని, ఖబర్దార్ రేవంత్ రెడ్డి అంటూ హెచ్చరించారు. ఓ పక్క సుప్రీంకోర్టు కాళేశ్వరాన్ని అద్భుత ప్రాజెక్టుగా అభివర్ణిస్తుంటే, కాంగ్రెస్ నాయకులు మాత్రం రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాలేశ్వరం ప్రాజెక్టు ఒక వరప్రదాయని అని కొనియాడారు. అక్బరుద్దీన్ ఓవైసీ కాలేశ్వరంపై మాట్లాడిన మాటలే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది అన్నారు. కాలేశ్వరం అంటే మేడిగడ్డ ఒకటే కాదని, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 21 పంప్ హౌస్ లు, 18 సబ్ స్టేషన్లు, 107 కి.మీ. ల సొరంగ మార్గంతో పాటు 3017 కి.మీ.ల పొడవు గ్రావిటీ కెనాల్ ఉందన్నారు. తెలంగాణలోనీ మిగులు జలాలను ఆంధ్ర రాష్ట్రానికి దోచిపెట్టడానికి చంద్రబాబుకు రేవంత్ రెడ్డి గురుదక్షిణగా ఇస్తున్నాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు, మోదీలు ఇద్దరు తోడు దొంగలే అని విమర్శించారు.బీఆర్ ఎస్ హయాంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రతి గ్రామంలోని రైతుల పొలాలకు సరిపడా యూరియాను అందించిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యూరియా కోసం రైతులు క్యూ లైన్లో నిలబడి అరిగోస పడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటి మాజీ చైర్మన్ మారపాక రవి,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్,మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆక్కెనపల్లి బాలరాజు,నాయకులు ఇనుగాల నర్సింహ రెడ్డి,కనకం గణేష్,చింత శ్రీనివాస్,పెసరు సారయ్య, బంగ్లా శ్రీనివాస్, ఒగ్గు రాజు,గోవిందు అశోక్, గుండె మల్లేష్,కుంభం కుమార స్వామి, ఆకారపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మహా అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం

**డీసీపీ రాజమహేంద్ర నాయక్**

**శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో**

**మహా అన్నదాన కార్యక్రమం**

**గణనాధునికి ప్రత్యేక పూజలు చేసిన డిసిపి**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్: వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని డిసిపి రాజమహేంద్ర నాయక్ అన్నారు. సోమవారం జనగామ పట్టణంలోని గండ్లగడ్డ కృష్ణ బావి గణపతి ఆలయంలో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని డిసిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో డిసిపి చే అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాతలు పోకల నరసింహులు, బాల లక్ష్మీ వినయ్ కుమారులు పాల్గొన్నారు. గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులునిర్వహిస్తున్నట్లు తెలిపారు. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, దుబాయ్ శీను. గట్టు దామోదర్,గట్టు రమేష్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్. లింగమూర్తి , సంతోష్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , సిరిమల్లె అనిల్, బొల్లం నరేష్ కట్కూరి రామకృష్ణ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతపై సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన

తొర్రూర్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా యూరియా కొరత తీర్చాలని దశల వారి ఆందోళన కు సిద్ధం కావాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం నేడు జరిగిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు.రైతులు యూరియా కోసం చేస్తున్న పోరాటాలకు మద్దతుగా సెప్టెంబర్ 2 నుండి 10 వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మండల డివిజన్ జిల్లా కేంద్రాలలో ఆందోళన చేయనున్నామని ఆయన తెలిపారు. ఈ ఆందోళనలకు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 31 వరకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సి ఉండగా నేటికీ 5.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేశారని ఆరోపించారు. చైనా నుండి దిగుమతి కాలేదని ఆపరేషన్ సింధూర్ వల్ల దృష్టి పెట్టలేదని చిలక పలుకులు పలుకుతున్న కేంద్ర ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా రైతాంగానికి ముఖ్యమైన యూరియా కొరత సమస్య ఎందుకు తెలియదని ప్రశ్నించారు. బాధ్యత




మరిచిన బిజెపి పార్టీ యూరియా కొరతపై ఆందోళన చేయటం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళికల ప్రకారం అవసరమాకు యూరియాను తెప్పించుకోవటంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. తమ లోపాన్ని కప్పిపుచ్చుకోవడానికి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ చేతులు దులుపుకోవడం సరికాదన్నారు. పంట పొలాలలో పనులు చేయాల్సిన రైతులు రాత్రి పగలు మరచి భారీ వర్షాలలో సైతం నిత్యం రోడ్లమీద నిరసన తెలియజేయాల్సిన దుస్థితికి కారకులు ఎవరని ఆయన ప్రశ్నించారు. యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలని డిమాండ్తో సెప్టెంబర్ 2 నుండి 10 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో జరుగు ఆందోళన కార్యక్రమంలో రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ కొంతమంది డీలర్స్ యూరియాలో బ్లాక్ చేసి అధిక ధరలకు అమ్ముకోవడం సరికాదని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో శ్రీరాం పుల్లయ్య ఎండి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి



## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### ప్రజావాణి కార్యక్రమానికి 179 దరఖాస్తులు



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబం. దిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు 179 వినతులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరగా ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి వినతులను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తాం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడి



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్: ప్రజలు అందించిన ప్రతి దరఖాస్తు పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లు (రెవెన్యూ) బెన్షా లోమ్,( స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలసి కలెక్టర్ ప్రజావాణి నిర్వహించి ప్రజల వద్ద నుండి 69దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో జనగామ, స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు గోపి రామ్, డిఎస్ వెంకన్న, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏ.వో. శ్రీకాంత్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారంజిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్వో విజయలక్ష్మిలు పాల్గొని ప్రజల నుంచి వినతులు లు స్వీకరించారు. ప్రజావాణి కి 120 దరఖాస్తులు రాగా వాటిని వివిధ శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో , డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, సంక్షేమ శాఖ హాస్టల్ ఆర్సివో అపర్ణ, సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించండి

### జీడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్

### వివిధ విభాగాలకు సంబంధించి 81 ఫిర్యాదులు

### బల్దియా ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం





వరంగల్ టౌన్, సెప్టెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: గ్రీవెన్స్ ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమాన్ని పురస్కరించుకొని బల్దియా ప్రదాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తు లను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి , డి ఎఫ్ ఓ శంకర్ లింగం, సి హెచ్ ఓ రమేష్ ,ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్, రవీందర్ రాడేకర్ , డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య, పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు బయలుదేరిన పిఆర్టియు దేవరుప్పుల ఉపాధ్యాయులు




**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** సీపీఎస్ అంతం పీఆర్టీయు పంతం అనే నినాదంతో రాష్ట్ర పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం పిలుపు మేరకు సోమవారం దేవరుప్పుల మండలానికి చెందిన దాదాపు 50 మంది ఉపాధ్యాయులు సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ మహా



ధర్నాకు బయలుదేరినట్లు పిఆర్టియు దేవరుప్పుల మండల అధ్యక్షులు అంబటి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఎస్ ఉపాధ్యాయుల పోరాటానికి ఓపీఎస్ ఉపాధ్యాయులు సైతం మద్దతు ఇవ్వడం హర్షనీయమని అన్నారు. ఉపాధ్యాయులందరూ కలిసికట్టుగా నిలబడితేనే విజయం సాధ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి పాత ఫించను విధానాన్ని అమలు చేయాలన్నారు. అంతే కాకుండా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలు, పీఆర్సీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల కార్యదర్శి గోలి తిరుపతిరెడ్డి రాష్ట్ర బాధ్యులు వనం లక్ష్మణరావు దోసపాటి శ్రీనివాస్ మదన్మోహన్ రెడ్డి సోమరాజు శోభారాణి మెతుకు రాజు బైరి అశోక్ కిరణ్ కుమార్ రామన్న సునీత స్వప్న రామన్న రాధిక ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింత మల్లయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు గాదరి శ్రీకాంత్ తాత చింత మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లబోయిన గిరి యాదవ్ నాయకులు బిల్లా యాదవ రెడ్డి జోగు సోమనర్సయ్య బొందుగుల సోమయ్య చింత పరుశురాములు చింత నరేందర్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ కార్యకర్తలు యువజన నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి




**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్(సూర్య):** తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్ , సెక్రటరీ జనరల్ ఎండీ రఫీ , రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సామ మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు ఒప్పందాల్లో భాగంగా, ప్రపంచ బ్యాంకు షరతులకు లోబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2004 సెప్టెంబర్ నుంచి ఉద్యోగ , ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను అమలు చేస్తున్నారని ఇది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలకు పెను శాపంగా మారిందని రిటైర్మెంట్ అయిన తర్వాత కనీసం గౌరవప్రదమైన జీవితాన్ని గడప లేకుండా ఉందని, ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ కంటే తక్కువగా రిటైరైన ఉద్యోగులకు పెన్షన్ అందుతుందని ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో సిపిఎస్ నుంచి వైదొలిగి పాత పెన్షన్ విధానంలోకి మారే అవకాశం ఉన్నప్పటికీ గత ప్రభుత్వము సిపిఎస్ లో కొనసాగుతామని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయడం ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా కేంద్రం సిపిఎస్ ను యుపిఎస్ గా మార్చిందని కానీ ఇది కూడా ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తప్పనిసరిగా పాత పెన్షన్ విధానాన్ని



అమలుపరచాలని డిమాండ్ చేశారు. పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని రద్దుచేసి దేశవ్యాప్తంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ భిక్ష కాదని పెన్షన్ ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దీని అమలుపరచాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులుగా గెలిచినటువంటి వారు ఒక్కరోజు పదవిలో ఉన్న వారి జీవితకాలం పెన్షన్ పొందుతున్నారని, కొంతమంది ప్రజా ప్రతినిధులు ఒకటి కంటే ఎక్కువ పెన్షన్లు కూడా పొందుతున్నారని, 30 సంవత్సరాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో వివిధ సేవా కార్యక్రమాల్లో ఉద్యోగ జీవితాన్ని గడిపిన ఉద్యోగులకు మాత్రం రిటైర్ అయిన తర్వాత పెన్షన్ లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రభుత్వం లో , ప్రజలలో భాగమేనని వారి రిటైర్మెంట్ జీవితాన్ని గౌరవప్రదంగా సుఖప్రదంగా జీవించేలా పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలని, పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని పిఆర్సి నివేదిక తెప్పించుకొని తక్షణమే పి ఆర్ సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు ఏ మురలీకృష్ణ, షేక్ యాకూబ్ , టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, పూర్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రిటైర్డ్ పెన్షన్ సంఘం బాధ్యులు మైస నాగయ్య, కాగితపు వీరయ్య, టి ఎస్ టి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు వీరు నాయక్, డిటిఎఫ్ జిల్లా నాయకులు దేవేందర్ రాజు , టీజీటీఎఫ్ రాష్ట్ర నాయకులు కిరణ్ సింగ్, టీఎన్జీవోస్ ట్రెజరర్ మైసూర్ రోహిత్, టీజీవోస్ సెక్రటరీ కొప్పు ప్రసాద్, సిపిఎస్ సంఘ జిల్లా అధ్యక్షులు నాగ ముని, మున్సిపల్ ఎంప్లాయిస్ నాయకులు రమేష్, తెలంగాణ రెవెన్యూ అసోసియేషన్ నాయకులు ఫిరోజ్, డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు విజయ్ కుమార్, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీ, మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు పి మంజుల, సుభద్ర, రాజ్యలక్ష్మి ,రమ్య, అమీనా, వివేక్ , ఉపేందర్, రామలింగారెడ్డి , బతుల శ్రీనివాస్ , అజీజ్ తదితరులు పాల్గొన్నారు.



## గంగమ్మ ఒడికి పయనమైన గణనాథుడు



**నెల్లికుదురు సెప్టెంబర్ 1మేజర్ న్యూస్ (సూర్య)** గణపతి నవరాత్రులలో భాగంగామండల కేంద్రంలోని ప్రసాద్ ఫోటో స్టూడియో ప్రొప్రైటర్, సీనియర్ జర్నలిస్టు సింగరం నాగేంద్రప్రసాద్ స్వర్ణలత దంపతులు వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వారి స్వగృహంలో నిలుపుకున్న గణపతిని ఐదు రోజులు ధూపదీప నైవేద్యాలతో పూజించి సోమవారం గంగమ్మ ఒడికి అంగరంగ వైభవంగా వెళ్లిరా గణపయ్య....మళ్లీ ఏడాది తిరిగి రావయ్యా అంటూ.....ఆకేరు వాగులో నిమజ్జనం చేయడానికి సాగనంపారు. గణపయ్యను సాగనంపే క్షణంలోవారి పిల్లలు చిన్నబుచ్చుకోనీ కళు ృచమర్చారు.ఏది ఏమైనప్పటికి బొజ్జ గణపయ్యను ఆటపాటలతో సాగనంపారు.ఈ కార్యక్రమంలో దీక్షిత్, లాలస, తోటసునీల్, దండంపెల్లి వెంకట సాయిలు, బూడిద రవీందర్, వెన్ను యాదగిరి ఉన్నారు.

## భక్తితో కొలిచే భక్తులకు ముక్తిని ప్రసాదించే దైవం



**ఆత్మకూరు సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** దేవగణాధులకు అధిపతి ఆది పూజలు అందుకునే గణనాధునికి భక్తితో కొలిచే భక్తులకు ముక్తిని ప్రసాదించే దైవం వరసిద్ధి వినాయకుడు అని వేద పండితులు రాంపెల్లి పవన్ కుమార్ శర్మ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ముదిరాజు సంఘం భవనములో ఏర్పాటైన వినాయకుని సమక్షంలో వేద పండితులు పవన్ కుమార్ శర్మ గణపతికి ఘనమైన పూజలు నిర్వహించిన అనంతరం వేదమంత్రోత్సరణలతో మహిళల చేత మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహింపజేశారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధల తో రకరకాల పండ్లు, పూలు కుంకుమ పసుపు, కొబ్బరికాయలు, కలశం చెంబులు తీసుకొని వచ్చి భక్తిశ్రద్ధలతో మంగళ గౌరీ వ్రతాన్ని నిర్వహించారు. పండితులు పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ గణపతికి ఎంత భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే అంత అనుగ్రహం ఉంటుందన్నారు. గణపతి పూజ చేయకుండా ఏ పూజ చేసినా ఫలితాన్ని ఇవ్వదని భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ముందుగా గణపతికి పూజ చేసిన అనంతరం ఇతర పూజలు నిర్వహించడంతో సంపూర్ణ అనుగ్రహం కలుగుతుందన్నారు. గణపతి అనుగ్రహముతో ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలూ మీ పిల్లల ఉన్నత ఉద్యోగాలూ చదువుల్లో రాణించాలని గణపతిని వేడుకున్నారు. గణపతి అనుగ్రహముతో ఆత్మకూరు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేద పండితులు గణేష్ ని వేడుకున్నారు. అనంతరం భక్తులందరికీ రకరకాల తీర్థప్రసాదాలను వితరణ చేసి మహాన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు, కుల పెద్దమనుషులు, మత్స్యశాఖ కమిటీ బృందం, మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు

# 2025 సెప్టెంబర్ 1 నుండి 17 వరకు జనగామ జిల్లాలో జరుగు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయండి

### - జోగు ప్రకాష్ సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి..



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్01):-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 1 నుండి 17 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం నాడు ప్రారంభ సూచికంగా జనగామ పట్టణంలో ఏసి రెడ్డి నగర్ బాణాపురం ఐదవ వార్డ్ అంబేద్కర్ నగర్ సంజయ్ నగర్ ధర్మకంచ గిన్నిగడ్డ నెహ్రూ పార్క్ కలెక్టర్ కార్యాలయం దగ్గర చవరస్త వివిధ వార్డులలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తదితర ప్రాంతాలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజయేందర్ ఎండి అజారుద్దీన్ ఇర్రి అహల్య తదితర నాయకులు పాల్గొని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట గొప్పతనం జనగామ ప్రాంతానికి దక్కిందని జనగామ ప్రాంతంలోని కడవెండి పాలకుర్తి కేంద్రంగా తిరుగుబాటు పోరాటం తెలంగాణ మొత్తం వ్యాప్తించి సాయుధ పోరాటానికి ఊపిరిలు ఊదిన గడ్డ జనగామ అని వారు వివరించారు ఈ పోరాటంలో నాలుగువేల మంది అమరులయ్యారని 10 లక్షల ఎకరాల భూమి ప్రజలకు పంచబడ్డదని బానిస వెట్టి చాకిరి విముక్తి కాబడ్డదని అంటరానితనం నిర్మూలించటం కోసం కృషి జరిగిందని అలాగే దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టాలు తీసుకురావడానికి నాంది పలికింది ఈ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డ ఎట్టి మనుషులు మట్టి మనుషులు చేసిన మహత్తర పోరాటం అని ఈ సందర్భంగా అన్నారు....

# జనగామ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు నల్ల నరసింహులు విగ్రహాలు ఏర్పాటు చేయాలి



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 01) :-** జనగామ పద్మశాలి అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ మరియు నల్ల నరసింహులు విగ్రహాలను ఏర్పాటు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ జిల్లా కడవెండి ముద్దుబిడ్డ నల్ల నరసింహులు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అలాగే తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమ నాయకులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ నెలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి మరియు వర్ధంతి కార్యక్రమాలు ఉన్నాయి కావున కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషం కానీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహన్ని జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు కోసం భూమి పూజ చేసే విధంగా చూడాలని మా పద్మశాలి సంఘం తరఫున తమరికి విన్నవించుకుంటున్నాము. అలాగే జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు జనగామ జిల్లా కడవెండి వాస్తవ్యులు తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన నల్ల నరసింహులు విగ్రహాన్ని కూడా వారితో పాటు ఏర్పాటు చేయాలని కోరగా జనగామ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్ల నరసింహులు కుమార్తె చింతకింది అరుణ, పోపా గౌరవ అధ్యక్షులు మచ్చ బాలనర్సయ్య, జనగామ పోపా ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్,సహాయ కార్యదర్శి నల్ల ఆంజనేయులు, పోపా మాజీ ప్రధాన కార్యదర్శి నల్ల యాదగిరి, సొసైటీ డైరెక్టర్ కుందారపు బైరునాథ్, పరమేశ్వర్, పాల్గొన్నారు

# సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ని పునరుద్ధరించాలి

**- జిల్లాకార్యదర్శి సంఘశ్రీనివాస్**

**- కాంగ్రెస్ ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలంటున్న టి పి టి ఎఫ్**

**నెల్లికుదురు సెప్టెంబర్1 మేజర్ న్యూస్(సూర్య)** సిపిఎస్ ను రద్దుచేసిఓపిఎస్ ని పునరుద్ధరించాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని నరసింహుల గూడెం ఎంపీయూపీఎస్ పాఠశాలలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు బి . శ్రీనివాస్ అధ్యక్షతన CPS రద్దుచేసి పాతపెన్షన్ విధానం (Ops) అమలు చేయాలని కోరుతూ భోజనవిరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి సంగశ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 2004 తరువాత నియమాకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని అప్పటి ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చి తీవ్ర నష్టంచేకూర్చాయని, 25 నుండి 30 సంవత్సంములు సేవచేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈపథకం ద్వారా సామాజిక పెన్షన్ అందు కుంటున్న వారికంటే తక్కువ పెన్షన్ రావడం జరుగుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి 10% కాంట్రిబ్యూషన్ వసూలు చేసి కార్పొరేట్ శక్తులకు అందిస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం సరైనది కాదని పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూరుస్తూ, ఉద్యోగులను టెన్షన్కు గురిచేసే CPSను రద్దుచేసి, ఓపిఎస్ పునరుద్ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, సయ్యద్, మమత పాల్గొన్నారు.



## ఎస్సీ సామాజిక వర్గానికి సర్పంచ్ గా

# పోటీ చేసే రిజర్వేషన్ కేటాయించాలి

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ కు వినతిపత్రం అందజేత**

**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం గ్రామ ఎస్సీ సామాజిక వర్గానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అవకాశం రాలేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించి సర్పంచ్ స్థానానికి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసి కలెక్టర్ ను విన్నవించుకున్న ధర్మాపురం ఎస్సీ సామాజిక వర్గం నాయకులు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల యాకయ్య దౌపాటి



అనిల్ దౌపాటి మల్లయ్య ఎడెల్లి సైదులు దౌపాటి ఎల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల గ్రామ ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షులుగా రాసాల మల్లయ్య

**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల గ్రామ ట్రాక్టర్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా రాసాల మల్లయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం దేవరుప్పుల మండల కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో యూనియన్ పాలకవర్గం ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఓర్సు ఎల్లయ్య, కార్యదర్శిగా జక్కుల నరేష్, కోశాధికారిగా జక్కుల గంగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సలహాదారులుగా తోటకూరి నరసయ్య నాతి పూర్ణచందర్ తోటకూరి బాలరాజు బొందుగుల నరేష్ ముక్కర కొండయ్య కారుపోతుల సతీష్ రెడ్డిరాజుల సత్తయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాసాల మల్లయ్య మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ట్రాక్టర్ యూనియన్ సభ్యులు నిబంధనలకు విరుద్ధంగా పని చేయరాదని, యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.



## యువశక్తి యూత్ వారి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**కొడకండ్ల,సెప్టెంబర్1 మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్ల మండలం లోని ఏడునుతుల గ్రామంలో యువశ క్తి యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతిని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కె సతీష్ మాట్లాడుతూ యువశక్తి స్థాపించి పది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఈ మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలు ఫీల్డ్ అసిస్టెంట్ సందెల వెంకన్న మరియు వారి సతీమణి వివోఎ కృష్ణవేణి గార్లుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. మహిళచే లలిత సహస్రనామం పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

## గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం



**గార్ల సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్( సూర్య )** మండల కేంద్రంలోని వాటర్ ట్యాంక్ బజారు గౌడ సంఘం నందు గణేష్ యూత్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహా అన్నప్రసాద కార్యక్రమంలో సుమారు 800 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. బానోత్ హథిరామ్ నాయక్ సి.ఐ చలమల నటేష్ గౌడ్ రాము రాజకుమారి వీరన్న ఆర్.ఆర్ ఉపేందర్ తునగర్ విజయ్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ పల్లా నరసయ్య రూపన్ శంకర్ కనకలక్ష్మీ,కల్లెం సురేష్ కొదుమూరి రాకేష్ లు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## అశ వర్కర్ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి





**గార్ల సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ ( సూర్య ):** ఆశ వర్కర్ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ కమ్యూనిటీ హెల్త్ (అశ) వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని అంబేద్కర్ బాటలో పయణించాలి

**- దళితుల అభ్యున్నతికి రౌతు రమేష్ కృషి**
**- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య**



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య).** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందించిన ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొవాలని, దళితుల ఆభ్యునతికి రౌతు రమేష్ కృషి మరువలేనిదని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎర్రగట్టు గుట్ట సమీపంలోని బాలాజి గార్డెన్ లో డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ విద్యుత్ ఉద్యోగానికి పదవి విరమణ,సన్మాన సభ జరిగింది. ఈ సభ కు ముఖ్య అతిథిగా హజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య రౌతు రమేష్, ప్రమీల దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తరతరాలుగా బానిసత్వం లో మునిగిపొయిన ఎస్సీఎస్టీ ల విముక్తికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జీవితాంతం పొరాటం చేశారన్నారు. ప్రశ్నించే తత్వం లేకపొతే సమాజ మనుగడ లేదన్నారు. చదువే సమాజ మార్పు కు దోహదం చేస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబం నుండి రౌతు రమేష్ ఎదిగివచ్చాడన్నారు. డిబిఎఫ్ వ్యవ స్థాపకులు కొరివి వినయ్‌కుమార్ మాట్లాడుతూ.. వామపక్ష భావజాలంతో విద్యార్ధి ఉద్యమ నాయకుడిగా రౌతు రమేష్ జీవితం మొదలు పెట్టి జర్నలిస్టుగా, ఉద్యోగిగా పని చెస్తునే దళిత ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచెస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, రేణికుంట్ల ప్రవీణ్, జిల్లా శంకర్,రాముబాబు నాయక్, డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, వివిధ సంఘాల నాయకులు పాల్గోని రౌతు రమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నమీండ్ల శ్రీనివాస్, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, కేయూ జెఎసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాంచందర్ రావ్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సింగారపు రవి ప్రసాద్, డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, జిల్లా నాయకులు పసుల దాసు,దోమ కొమురయ్య, చిలువేరు స్వామి, మొగిళి, వివిధ సంఘాల నాయకులు బండి ఆశోక్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రవీణ్ దేవానందన్ కు ఎర్లీ కేరిర్ రికగ్నైజేషన్ ఇన్ ఫార్మసీ ఎడ్యుకేషన్ అవార్డు

**హసన్ పర్తి, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య).** కోపెన్‌హగన్, డెన్మార్క్ దేశంలో జరిగిన ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫార్మసీ కాంగ్రెస్ 2025లో సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కి చెందిన అధ్యాపకుడు ఎర్లీ కేరిర్ రికగ్నైజేషన్ ఇన్ ఫార్మసీ ఎడ్యుకేషన్ అవార్డు అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ విద్యలో అందించిన సేవలకు వివిధ వర్గాల ఉపాధ్యాయులకు ఇచ్చే ఈ అవార్డు కు ప్రవీణ్ దేవానందన్ ని ఎంపిక చేయటం మన దేశానికి గర్వకారణంగా, ఐపీఎ(ఇండియన్ ఫార్మసిటికల్ అసోసియేషన్ హన్మకొండ బ్రాంచ్) అభినందించింది. ఈ ఎఫ్ ఐ పి సదస్సులో 120కి పైగా దేశాల నుండి 3300కిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం 5 వేర్వేరు వ్యక్తిగత అవార్డులు ఇస్తారు. ఈ సంవత్సరం ఎర్లీ కేరిర్ రికగ్నైజేషన్ ఇన్ ఫార్మసీ ఎడ్యుకేషన్ అవార్డు ఇవ్వబడింది. ముఖ్యంగా, 2023లో బ్రిస్బేన్‌లో ఎర్లీ కెరీర్ లీడర్షిప్ సౌత్ ఈస్ట్ ఏసియా అవార్డు, అలాగే 2024లో దక్షిణ ఆఫ్రికాలోని కేప్‌టౌన్‌లో గ్లోబల్ లీడర్షిప్ అవార్డు టాన్ హెూక్ కాలర్ అందుకున్నారు. ఫార్మసీ రంగంలో, ప్రపంచ వ్యాప్తంగా కొత్త కొత్త పరిశోధనలకు, అన్వేషణల కు, డాక్టర్ ప్రవీణ్ దేవానందన్ అనుసరిస్తూ, మార్పుకు తగ్గట్లుగా తమ విద్య బోధనలు, పరిశోధనలకు గాను ఈ అవార్డు అవును వచ్చింది. ఈ సందర్భంగా సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాల చైర్మన్ టి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, తమ కళాశాల ఆధ్వర్యంలో ఈ అవార్డు వరుసగా మూడవసారి అందుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజశ్రీ, అధ్యాపకులు, డాక్టర్ ప్రవీణ దేవానందన్‌కు అభినందనలు తెలియజేశారు.



# రైతులకు అందుబాటులో యూరియా



**పెద్దవంగర, సెప్టెంబర్ 1, (సూర్య న్యూస్)** రైతులకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి జి స్వామి నాయక్ తెలిపారు. నేటి నుండి పెద్దవంగర సొసైటీలో 10 మెట్రిక్ టన్నుల యూరియా, పోచంపల్లి సొసైటీలో 10 మెట్రిక్ టన్నులు, చిన్నవంగర సొసైటీలో 10మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని, యూరియా కోసం రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని సూచించారు. మండల వ్యాప్తంగా మొత్తం 30 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ కలెక్టరేట్ ఎదుట నిరసన



**డోర్నకల్ సెప్టెంబర్ 01: మేజర్ న్యూస్ (సూర్య)** సిపిఎస్ రద్దు కోరుతూ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు జిల్లా కలెక్టర్ ఎదుట నిరసన కార్యక్రమ నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు పాల్గోన్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినహామీ మేరకు సిపిఎస్ ని వెంటనే రద్దు చేయాలన్నారు. రద్దు చేసేవరకు ఉద్యమం ఉదృతం చేస్తామని అదేవిధంగా జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాదులో జరిగిన నిరసన కార్యక్రమానికి మండల ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్ సినీయర్ నాయకులు సీతరామారావు,అజయ్, అమీన్,అరుణ,చంద్రశేఖర్,వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# యాదవ మహాసభ మండల కమిటీ రద్దు



**కమలాపూర్ సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :-** అఖిలభారత యాదవ మహాసభ కమలాపూర్ మండల శాఖను రద్దు చేస్తున్నట్లు మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల రవి యాదవ్ తెలిపారు. సోమవారం యాదవ భవనంలో యాదవ మహాసభ మండల శాఖ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ 10 సంవత్సరాల పదవీకాలం ముగియడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. నూతన కమిటీని ఏడవ తేదీన ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో యాదవ భవనాలు మంజూరు చేయాలన్నారు. గోర్లు, మేకల పెంపకంలో కాలానుగుణంగా వచ్చే వ్యాధులకు ఉచితంగా టీకాలు వేయాలని మందులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని జనాభా ప్రతిపాదికన వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సల్పాల శ్రీనివాస్ యాదవ్, పాక చంద్రమౌళి యాదవ్, గుండేడు కుమార్ యాదవ్, సాంబయ్య యాదవ్, జక్కుల రమేష్ యాదవ్, అట్ల చందర్ సింగ్ యాదవ్, భాష బోయిన రమేష్ యాదవ్, పోతరవేణి రాజకుమారి యాదవ్, పాక శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఘనంగా ఎమ్మెల్యే రేవూరి పుట్టినరోజు వేడుకలు



**ఆత్మకూరు సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసుకొని ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ ,మండల సమన్వయ సభ్యులు ఎనకతల రవీందర్ ,ముద్దం సాంబయ్య, ఎం డి అబ్దుల్ గఫూర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, మాజీ జెడ్పిటిసిలు కక్కర్ల రాధిక రాజు, అంబటి రాజస్వామి, మాజీ సర్పంచులు కంచా రవికుమార్, పిఎసిఎస్ డైరెక్టర్లు, రాష్ట్ర కాంగ్రెస్ యూత్ నాయకులు రేవూరి రణధీర్ రెడ్డి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు కోమన్ల చంద్రారెడ్డి, వెళ్తే వెంకటేశ్వర్లు, వంతుర్తి రవీందర్, కోలా రమేష్, తాళ్ల కిరణ్ కుమార్, ఇందిరమ్మ గృహ నిర్మాణ కమిటీ సభ్యులు బరుపట్ల అయోధ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భయ్యా కుమారస్వామి ,లక్కర్స్ కుమారస్వామి, గ్రామ ప్రచార కార్యదర్శులు అలువాల రవి వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చి ప్రకాశ్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని నినాదా లతో, బాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా పాల్గొని కేరింతల తొ ఘనంగా నిర్వహించారు.

# జనగామ జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**జనగామ జిల్లా సూర్య (ప్రతినిధి సెప్టెంబర్ 01) :-** రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జనగామ జిల్లా బిజెపి అధ్యక్షులు సౌడ రమేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై స్థానిక జిల్లా కలెక్టర్ కు మేమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పాల్గొని జనగామ జిల్లాలో ఉన్న సమస్యలపై మాట్లాడుతూ స్థానిక ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ టీఆర్ఎస్ 60 40 చొప్పున పంచుకోవడం జరిగింది. అని అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వకపోవడం పై చాలా బాధాకరంఅని అదేవిధంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను తుంగలో తొక్కి తూ తూ మంత్రంగా ప్రజాపాలన చేయడం చాలా బాధాకరమని వారు మాట్లాడారు రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెపుతారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి, ఉడుగుల రమేష్, లేగ రామ్ మోహన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంజి రెడ్డి తౌకల ఉమారాణి పట్టణ అధ్యక్షులు అనిల్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య లక్ష్మరెడ్డి వివిధ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు




## నడికూడ మండల కేంద్రంలో ఘనంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జన్మదిన వేడుకలు



**నడికుడ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య:** నడికుడ మండల కేంద్రంలో ఎమ్మెల్యే రేవుల ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యేగా రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం పరకాల నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ కొరకు గొల్ల కురుమలు ఐక్యమత్యంతో పోరాడాలి

**- మేకల వీరన్న యాదవ్ టిపిసిసి ఓబీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్**



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** బీసీ కులాల్లో అత్యధిక శాతం జనాభా కలిగి ఉన్న గొల్ల కురుమ యాదవ జాతి కావున రాజకీయాల్లో ముందు వరుసలో నిలబడి యాదవ జాతికి గుర్తింపును తెస్తూ రాజకీయాలను శాసించే స్థితిలో ఉండాలంటే రిజర్వేషన్లను మనం సాధించుకోవాలని టిపిసిసి ఓబీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ సోమవారం మండల కేంద్రంలోని చిన్న బస్టాండ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈసందర్భంగా యాదవులతో కలిసి యాదవ సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదిన జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్‌లో నిర్వహిస్తున్న గొల్లకురుమ,యాదవ సదస్సుకు యాదవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపు నిచ్చారు.బీసిలు 42శాతం రిజర్వేషన్ సాధనకై గొల్ల కురుమ యాదవులు వారి రిజర్వేషన్లను ఐక్యమత్యంతో పోరాడడానికి సిద్ధం కావాలని అన్నారు.గొల్ల కురుమ యాదవ జాతి యువతకు విద్య, ఉపాధి, ఉద్యోగాలలో, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం దక్కాలంటే బీసీ రిజర్వేషన్లను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదవుల మండల అధ్యక్షులు చిన్నాల కట్టయ్య,దొండ శ్రీను,పూజారి కొమురయ్య, కొట్టం యాకమూర్తి, వల్లంల మురళి,గట్టిగొర్ల వెంకన్న, సోమయ్య, రవి, సంతోష్, దేవెందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి జన్మదిన వేడుకలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ పిఎ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్**

**ఆత్మకూరు సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కి హైదరాబాదు లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆత్మకూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ హైదరాబాదులో ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని కాంగ్రెస్ నాయకులు పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఉత్సాహంగా పనిచేసి జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లతో సహా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల కైవసం చేసుకోవాలని సూచించారు.



# రైతు ఘోషను పట్టించుకునే నాథుడే లేదు

**- యూరియా కోసం భారీ ఎత్తున లైన్ కట్టిన రైతులు**

**- యూరియా కష్టాలు తీరేది ఎప్పుడు**

**కొడకండ్ల సెప్టెంబర్ 1 (సూర్య న్యూస్)** జనగామ జిల్లా కొడకండ్ల మండలం లో రైతు సేవ సహకార సంఘం ని కార్యాలయం ముందు వ్యవసాయం పనులు మానేసుకొని లైన్లో నిలబడిన



రైతులు గోస మండల కేంద్రంలో చోటుచేసుకుంది అనంతరం వారు మాట్లాడుతూ వరి నాట్లు వేసి రెండు నెలలు దగ్గరికి వచ్చినా మాకు యూరియా అందడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి హరిగోశలు పడుతున్నామన్నీ రైతు ఆవేదన వ్యక్తంచేశారు,తిండి తిన్నాక ముందు ఎరువు దుకాణం ముందు ఎదురు చూస్తున్న మనీ, యూరియా యూరియా కోసం క్యూ నిలబడితే మాకు ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయి గత ప్రభుత్వంలో మాకు యూరియా కొరత లేదు రైతులను ఆదుకునే మానవుడే లేదు నిన్న రాత్రి నుంచి మేము రైతు సేవ సహకార సంఘం లి కార్యాలయం ముందే పడుకున్నాము యూరియా దొరకక మేము నానా ఇబ్బందులు పడుతున్నాము ఇకనైనా మాకు యూరియా కష్టాలు తప్పవా ఒక బస్తా యూరియా ఇచ్చిన చాలు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారుపలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటి కైనా ప్రభుత్వం గ్రామాల్లో యూరియా తయారీ, వాడకం గూర్చి రైతు వేదిక ద్వారా అవగాహన సదస్సు లు, కల్పించాలని రైతులు కోరుతున్నారు

## ఎమ్మెల్యే రేవూరికి శుభాకాంక్షలు తెలిపిన

# యూత్ కాంగ్రెస్ నాయకులు

**- యూత్ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలలో 20 శాతం సీట్లు కేటాయించాలని వినతి**

**ఆత్మకూరు సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** పరకాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మరియు వివిధ స్థాయి కమిటీ సభ్యులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు 100 కు పైగా జరుపుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్ లో 20 శాతం సీట్లు కేటాయించాలి. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్,పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ కమిటీ బృందంతో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు 20% సీట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న అమలు చేస్తామని అన్నారు. యువతతోనే కాంగ్రెస్ పార్టీకి,దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు.యువత కష్టపడి పనిచేయాలని అలాగే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్, సింగారపు రాజేష్, ఉపాధ్యక్షులు మేకల అనిల్,అచ్చ వర్ష , ప్రధాన కార్యదర్శి శ్రీరామ్,ఆత్మకూర్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామెర అధ్యక్షుడు నల్ల సుధాకర్, నదికూడా అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల అధ్యక్షుడు కృష్ణకాంత్,మండల ఉపాధ్యక్షులు మండల నరేష్, రాఘువ, వెంకటేష్, రేగుల రాజు, వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.



# ఆరు నెలలు గా జీతాలు ఇవ్వడం లేదు

**- మోడల్ స్కూల్ అవుట్సోర్సింగ్ సిబ్బంది కలెక్టర్ కు వినతి**

**జనగామ టౌన్ సెప్టెంబర్1 మేజర్ న్యూస్ సూర్య** : తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు, పిడి, కంప్యూటర్ ఆపరేటర్స్ నైట్ వాచ్మెన్ అటెండర్స్ చిరు ఉద్యోగులుగా పని చేస్తున్నటువంటి వారికి గత ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో జీవనోపాధి ఇబ్బందికరంగా ఉందని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత రోజులలో ధరలు పెరిగి ఇల్లు గడపాలంటే చాలా సమస్యలు ఉన్నాయి ఆరు నెలలుగా జీతాలు రాకపోవడంతో వారి కుటుంబాలు వారి జీవనోపాధి చాలా ప్రశ్నార్థంగా మారిందని వెంటనే ప్రభుత్వం దయ తలచి వారికి రావాల్సిన జీతభత్యాలను వెంటనే విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**- సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం**




**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ దేవరుప్పుల మండల నాయకులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది పొందుతారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

# అందర్నీ చల్లగా చూడు అయ్యా గణపయ్య

**- గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**





**మహబూబాబాద్ టౌన్ సెప్టెంబర్ 01 , మేజర్ న్యూస్ (సూర్య):** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని హనుమంతు రావు నగర్ కాలని నందు ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. దాతలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ బొజ్జ గణపయ్యకు పూజలు నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం చేశారు . ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పల్లపు ఉప్పలయ్య, సౌండ్ బాక్స్ దాత శేషం చిన్న, మాజీ కౌన్సిలర్లు పోతరాజు రాజు, చాగంటి భాగ్యమా, విజయమ్మ, మంగళపెల్లి రాజ్ కుమార్, గండికోట నరసింహ, ఐరన్ షాప్ యాకన్న, ఉంద్రాతి రంజిత్, కాంపెల్లి వెంకటేష్, తమటం రాములు, తిరుపెల్లి నర్సింహా, ఇటుకల రాజు, మేకల గోపాల్, తిప్పర్తి, సైదులు, కత్తుల నరేష్, ఫ్రెండ్స్ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు దానబోయిన నరసింహ, ఉపాధ్యక్షుడు జినక సతీష్, యూత్ సలహాదారుడు తమటం రాము, వేమూరి సర్వయ్య, మాదాసు రాజు మరియు ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో సహకరించిన దాతలకు, భక్తులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రెవెన్యూ గ్రామాల వారిగా రైతులకు యూరియా బస్తాల పంపిణీ

**- మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న**

**కేసముద్రం,సెప్టెంబర్ 1:** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ఇప్పటి నుంచి రైతుబంధు పోర్టల్ నుండి రెవెన్యూ గ్రామాల వారిగా రైతులకు యూరియా బస్తాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ..మండలానికి యూరియా అలాట్మెంట్ అయిన తర్వాత మండల వ్యవసాయ అధికారి రెవెన్యూ గ్రామాల వారిగా సొసైటీ పరిధిలో ఉన్న రెవెన్యూ గ్రామాలకు, విడతలవారీగా యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు. రైతుబంధు పోర్టల్ లో డౌన్లోడ్ చేసినటువంటి పట్టాదార్ పాస్ బుక్ సీరియల్ నెంబర్ ఆధారంగా జాబితాలో మొదటి సీరియల్ నెంబర్ నుంచి చివరి సీరియల్ నెంబర్ వరకు, విడుతల వారీగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ విధంగా పట్టాదార్ సీరియల్ నెంబర్ ఆధారంగా ఆ రెవెన్యూ గ్రామానికి అలాట్ అయినటువంటి రైతుల జాబితాను పంపిణీకి ముందు రోజు ఆ రెవెన్యూ గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రదర్శించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకన్న తెలిపారు.ఆ రెవెన్యూ గ్రామంలో అలర్ట్ అయినటువంటి రైతులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ తో తమకు కేటాయించిన ప్రాథమిక వ్యవసాయ సంఘం గాని, ప్రైవేటు డీలర్ వద్ద తమ ఆధార్ కార్డును సమర్పించి,ఈ పాస్ మెషిన్ ద్వారా, బయోమెట్రిక్ ద్వారా యూరియా పొందాలని కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తెలిపారు.రైతు సోదరులకు రెవెన్యూ గ్రామాల వారిగా పట్టాదార్ పాస్ బుక్ ఆధారంగా, ఇకనుంచి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, టోకెన్ విధానం ఉండదని,యూరియా కోసం ఇకనుంచి మండల కేంద్రానికి గాని, రైతు వేదిక వద్దకు రైతులు టోకెన్ల కోసం రావద్దని, రెవెన్యూ గ్రామాల వారిగా మాత్రమే పంపిణీ కార్యక్రమం ఉంటుందని, రైతు సోదరులు విషయాన్ని గమనించాలని తెలిపారు. విడతలవారిగా మండలానికి యూరియా వస్తుంది కాబట్టి రైతు సోదరులు ఎవరూ యూరియా కోసం, టోకెన్ల కోసం ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న రైతులను కోరారు.



# వాగులు దాటే ప్రయత్నం చేయొద్దు

**- కొత్తగూడ తహసిల్దార్ కే రాజు**
**- ఎస్ ఐ. రాజ్ కుమార్**

**కొత్తగూడ సెప్టెంబర్ 01 (మేజర్ న్యూస్ (సూర్య):** నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి మండల కేంద్రంలో ఉన్న పలు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొత్త గూడ తాహసిల్దార్ కె .రాజు ఎస్ ఐ రాజ్ కుమార్ లు అన్నారు.మండలంలోని నర్సంపేట - కొత్తగూడ గ్రామాల మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న గాదె,మరియు బుర్కపల్లి, రాళ్ల తిట్టేవాగు వాగులను సోమవారం నాడు తాహసిల్దార్ మరియు ఎస్ ఐ లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు ఎవరూ రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేష్, ఎంపీఓ రామకృష్ణ, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.





# కల్లుగీత కార్మికుడి కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు సమ్మి గౌడ్ పరామర్శ

**- 100 కిలోల బియ్యం అందజేత**

**కేసముద్రం,సెప్టెంబర్ 1:** కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు గంధసిరి బొందయ్య గౌడ్ మృతి చెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి,సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేసి, సమ్మయ్య గౌడ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు పెద్దలు మాట్లాడుతూ...ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గంధసిరి మల్లేష్, దొమ్మాటి శ్రీకాంత్,గంద సిరి అనిల్ కుమార్,పవన్ కుమార్,నల్ల మాస సందీప్, చిర్ర సాయి,చిర్ర ప్రభాకర్ పాల్గొన్నారు.



# రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



**శాయంపేట, సెప్టెంబర్ 1, మేజర్ న్యూస్ సూర్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రామకృష్ణ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని అలాంటి నేతపై కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ వ్యక్తిగత విమర్శలు, దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చేసే వాక్యలు ప్రజాస్వామ్యానికి పరిమితిదాటి ఉన్నాయని, దేశ ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు.దేశాన్ని తప్పు దారి పట్టించే రాజకీయాలు చేస్తే సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఇకపై ప్రధాని నరేంద్ర మోడీపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని లేనిపక్షంలో రాహుల్ గాంధీని నిలువరించే దిశగా బిజెపి పార్టీ ఉద్యమం కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ కానుగుల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, నాయకులు మేకల సుమన్, జొన్నోత్తుల జీవన్ రెడ్డి, కడారి చంద్రమౌళి, బాసని నవీన్, ముల్కనూరి వెంకటేష్,గొండ శ్రీనివాస్, నాతి విద్యాసాగర్, పున్నం సాంబయ్య, ఎర్ర తిరుపతిరెడ్డి, కొంగరి సుధాకర్, కన్నెబోయిన రమేష్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**పాలకుర్తి సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి గుడివాడ చౌరస్తాలో గల గుడివాడ విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు చారగొండ్ల శివ మాట్లాడుతూ పాలకుర్తి గుడివాడ చౌరస్తాలో గణపతి నవరాత్రు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని అన్నారు. గుడివాడ విగ్నేశ్వర కమిటీ స్థాపించి 40 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుందాని, ఇప్పుడు గణపతి నవరాత్రి ఉత్సవాల కొరకు శాశ్వత షెడ్డు నిర్మాణం పూర్తయిందని, దీనికి శాశ్వత ధాతలుగా చాలామంది భక్తులు వచ్చారని ఆయన పేర్కొన్నారు.మహా అన్నదాన కార్యక్రమానికి సహకరించినటువంటి దాతలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సింగ వెంకట్ రాజు, కాటబత్తిని రమేష్, తాళ్లపల్లి రామకృష్ణ, రేపాల అశోక్, రాపాక వెంకటేష్, రాపాక ఉదయ్, కామారపు సునీల్, రాపాక అనిల్, బొమ్మిశెట్టి ఎల్లేష్, రేగుల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.వేలాదిమంది భక్తుల రాకతో సందడిగా మారి మహా ప్రసాదం అంటూ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారని అన్నారు. అనంతరం మహా అన్నప్రసాద వితంతర కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపి దాతలను సత్కరించారు.

# ఇండ్లు సేకరించకుంటే ఓసి పనులు అడ్డుకుంటాం

**మల్హార్, సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :** తాడిచెర్ల ఓసీపీకి 500 మిట్లర్ల డేంజర్ జోన్లో ఉన్న ఇండ్లు,భూములను ఈ నెల 5లోపు టీఎస్ జెన్కో కంపెనీ అధికారులు సేకరించి పరిహారంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజి ఇవ్వకుంటే మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన, నిరసన చేపట్టి, ఓసిపి బొగ్గు తవ్వకాల పనులు అడ్డుకుంటామని భూ నిర్వాసితుల సంఘం నాయకుడు తాండ్ర మల్లేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు డిసెంబర్ 2022లో పిఎన్ ప్రచురించడం, ఆగస్టు 4న జిల్లా కలెక్టర్ కు విన్నవించడం జరిగిందని తెలిపారు.


# యూరియా కోసం రైతుల పడిగాపులు

**- పీఏసీఎస్ వద్ద బారులు తీరిన రైతులు**
**- యూరియా అందించాలని బీఆర్ ఎస్ నాయకుల ధర్నా**






**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్01,మేజర్ న్యూస్(సూర్య):** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద యూరియా కోసం రైతులు ఉదయం 6 గంటల నుండి పడిగాపులు కాశారు. మండలంలోని పలు గ్రామాల్లోని రైతులు ఒక్క యూరియా బస్తా కోసం గత వారం రోజుల నుండి పనులన్నీ వదులుకొని గంటల తరబడి క్యూలైన్లలో బారులు తీరారు.వారిని అదుపు చేయలేక పోలీసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.యూరియా బస్తాలు దొరకక పోవడంతో గత పది సంవత్సరాల కాలంలో ఇలాంటి గడ్డు పరిస్థితి రాలేదని రైతులు వాపోయారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఇలా రైతులను ముప్పు తిప్పలు పెట్టడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. తెల్లారితే చాలు యూరియా కోసం తాము పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వరి నాట్లు పూర్తయి యూరియా వేసే సమయం మించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సమేతంగా వచ్చి క్యూలైన్లలో నిలుచున్న తీరా తమవంతు వచ్చేసరికి బస్తాలు అయిపోవడంతో నిరాశకు లోనయ్యారు. మొక్కజొన్న, వరి, పత్తి పంటలకు ఇప్పుడు యూరియా వేయకుంటే దిగుబడిపై ప్రభావం పడుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎక్కువ మోతాదులో యూరియాను పంపిణీ చేసి సకాలంలో రైతులను ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. పోలీసులు ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను వారించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యూరియా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి యూరియా కోసం రైతులు పడిగాపులు కాయాల్సి వచ్చిందని తెలిపారు.యూరియాకు కృత్రిమ కొరత సృష్టించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు ఇస్తున్నారని ఆరోపణ చేశారు.
స్థానిక ఎమ్మెల్యే ఇప్పటికైనా స్పందించి రైతులకు ఎక్కువ మొత్తంలో యూరియా బస్తాలు అందేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,నాయకులు పెసరు సారయ్య, గాదె రాజు,కనకం గణేష్,చింత శ్రీనివాస్,జేపాల్ నాయక్,ఒగ్గు రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 11వ తారీఖున భవన నిర్మాణ కార్మికుల మహాసభ

**- సంఘం గౌరవ అధ్యక్షులు గునిగంటి మోహన్ గౌడ్**



**నర్సింహుల పేట సూర్యా మేజర్ న్యూస్.** మండల కేంద్రంలో 11 వ తారీకు జిల్లా మహాసభ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాము ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం మండలంలో ఉన్నటువంటి బిల్డింగ్ రంగం కార్మికులు ఈరోజు ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకోవడం జరిగింది ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు గునిగంటి మోహన్ గౌరవ సలహాదారు సురనేని మల్లయ్య అధ్యక్షులు ఎండి ఉస్మాన్ హాలీ మండల కార్యదర్శి పొనుగోటి యాదగిరి కోశాధికారి డప్పు కాటి అశోక్ ముఖ్య అతిథులుగా బిల్డింగ్ రంగం ప్రధాన కార్యదర్శి తడబోయిన శ్రీశైలం గారు ఎన్నికను నిర్వహిస్తూ కార్మికుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ మహాసభలు గత మూడు సంవత్సరాల కాలం నుండి నిర్వహించినటువంటి ఉద్యమాలు పోరాటాలు సాధించిన విజయాలను సమీక్షించుకొని తిరిగి వచ్చే మూడు సంవత్సరాలకు డిమాండ్స్ ను రూపొందించడం కోసం ఈ మండలంలో ఉన్నటువంటి స్థానిక సమస్యలు కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు ప్రభుత్వం కార్మిక వర్గం పై నిర్లక్ష్య వైఖరిగా వ్యవహరిస్తున్న తీరు కార్మిక చట్టాలు రద్దయిన వాటిని తిరిగి పునరుద్ధరించేంతవరకు కార్మిక వర్గం పోరాటానికి సమానత్వం చేయడం కోసం ఈ మహాసభల నిర్వహణ జరుగుతా ఉంది ఈ మహాసభలను జయప్రదం చేయడం కోసం ఈ మహాసభ ఆహ్వాన కమిటీ లోపల విజయాకర్ సురనేని మధు ఇసంపెల్లి యాకన్న దొంతు సత్తయ్య నీలం సత్యం మిడతపల్లి ఉప్పలయ్య షాబుద్దీన్ మాలోత్ రాజేష్ వీరందరూ వివిధ కమిటీల్లో భాగస్వాములు అవుతూ ఈ మహాసభలను జయప్రదం అవ్వడానికి కరపత్రాలు అలంకరణ మొత్తం మహాసభ జయప్రదంలో భాగస్వాములు కావాల్సిందిగా మొత్తం కార్మిక వర్గానికి పిలుపు నిస్తూ వారందరినీ సమయత్వం చేయడానికి ఈ సమావేశం జరిగింది ఈ సమావేశ అధ్యక్షులు సిఐటియు మండల అధ్యక్షులు సురనేని మల్లయ్య అధ్యక్షతన జరిగింది.

## యూరియా కొరత ఉందని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

**- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్**



**మంగపేట, సెప్టెంబర్ 1, సూర్య (మేజర్ న్యూస్):** యూరియా కొరత ఉందని బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ సోమవారం ఒక ప్రకటలో ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలనే లక్ష్యంతో బిఆర్ ఎస్ పార్టీ, లేని యూరియా కొరత ఉందని, తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి లభిస్తున్న మద్దతును చూసి ఓర్చుకోలేక స్థానిక ఎన్నికల్లో అప్రతిష్ట పాలు చేయాలని బూటకపు ఆరోపణలు చేయిస్తుందని ఆరోపించాడు. రాష్ట్ర రాజధానిలో బి ఆర్ ఎస్ నాయకులు కాలేశ్వరం ప్రాజెక్టులో వెలగబెట్టిన లక్ష కోట్ల కుంభకోణాన్ని, అదేవిదంగా దేశంలో మోడీ సర్కార్ చేసిన ఓటు చోరీని ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ పార్టీపై జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలతో ఎదురు దాడి చేయాలని చున్నారని అన్నారు. యూరియా కొరత అంటూ పక్కదారి పట్టిస్తున్న విషయం ప్రజలకు తెలుసని జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటుతో రైతులు రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెబుతారని నరేందర్ హెచ్చరించారు.

# బీసీ రిజర్వేషన్ కొరకు గొల్ల కురుమలు ఐక్యమత్యంతో పోరాడాలి

### - టిపిసిసి ఓబీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ మేకల వీరన్న యాదవ్

**కొత్త గూడ సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య)** బీసీ కులాల్లో అత్యధిక శాతం జనాభా కలిగి ఉన్న గొల్ల కురుమ యాదవ జాతి కావున రాజకీయాల్లో ముందు వరుసలో నిలబడి యాదవ జాతికి గుర్తింపును తెస్తూ రాజకీయాలను శాసించే స్థితిలో ఉండాలంటే రిజర్వేషన్లను మనం సాధించుకోవాలని టిపిసిసి ఓబీసీ వర్కింగ్ కమిటీ చైర్మన్ మేకల వీరన్న యాదవ్ సోమవారం మండల కేంద్రంలోని నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా యాదవులతో కలిసి యాదవ సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల శుక్రవారం రోజున ఐదవ (05 వ ) తేదిన జిల్లా కేంద్రంలోని యశోద గార్డెన్



లో నిర్వహిస్తున్న గొల్ల కురుమ,యాదవ సదస్సుకు యాదవులు అధిక సంఖ్యలో హాజరు కావాలని



పిలుపునిచ్చారు.బీసిలు 42శాతం రిజర్వేషన్ సాధనకై గొల్ల కురుమ యాదవులు వారి రిజర్వేషన్లను ఐక్యమత్యంతో పోరాడడానికి సిద్ధం కావాలని అన్నారు.గొల్ల కురుమ యాదవ జాతి యువతకు విద్య,ఉపాధి,ఉద్యోగాలలో,స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం దక్కాలంటే బీసీ రిజర్వేషన్లను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు, ననుబోతుల లింగన్న యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపన్న యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కొమ్మన బోయిన వేణు యాదవ్, ఆవుల అశోక్ యాదవ్, తుపాకుల పరుశురాం, నోముల ప్రశాంత్ యాదవ్, దాసరి అశోక్ యాదవ్, బండి అశోక్ యాదవ్, తోటకురి, మధు,యాదవ్, రాధారపు మల్లేష్ యాదవ్, చెవ్వ అనిల్ యాదవ్,లు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

### - సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**కొడకండ్ల,సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ కొడకండ్లమండల నాయకులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టబద్ధత చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ బస్టాండ్ ఆవరణంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది పొందుతారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళాఉత్సవాలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు



**కొడకండ్ల,సెప్టెంబర్ 1మేజర్ న్యూస్ (సూర్య) :** ఈరోజు జనగామ జిల్లా స్థాయి లో విద్యాశాఖ వారు నిర్వహించిన కళా ఉత్సవాల్లో కొడకండ్ల గురుకుల విద్యార్థులు రెండు విభాగాల్లోగ్రూప్ డాన్స్ టూ-డిఆర్ట్‌ల్లో ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ తెలిపారు. ఆర్ట్ ః క్రాఫ్ట్ విభాగంలో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించినట్టు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను, వాళ్ళని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

# గ్రామస్తులను రెచ్చగొట్టి రాజకీయంగా వాడుకోవాలనే ప్రయత్నం

### - డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో రాజకీయం చేస్తున్న నాయకులు

**తరిగొప్పుల సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య :** తరిగోప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై గ్రామస్తులను రెచ్చగొట్టి రాజకీయంగా వాడుకోవాలనే ఉద్దేశంతో రాజకీయ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని లబ్ధిదారులు వాపోయారు అక్కరాజు పల్లి గ్రామంలో 2022 డిసెంబర్ 28న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ప్రొసీడింగ్ జిరాక్స్ పత్రాలు గ్రామ సభలో లబ్ధిదారులకి అందించారు అదే సమయంలో ఎన్నికలు రావడం వల్ల ఆలస్యం జరిగిందని 30 డబుల్ బెడ్ రూమ్ లు సాంక్షన్ కాగా, ఇందులో 27 మందికి ప్రొసీడింగ్ గతంలో జిరాక్స్ పత్రాలు గ్రామసభలో ఇవ్వడం జరిగింది. డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో 30 ఇండ్లకి 30 మంది లబ్ధిదారులు ఉంటున్నారు. బొమ్మన రేణుక, మంచినీళ్ల పుష్ప, చింతల మైసయ్య జొన్నగొని రాజు ఈ నలుగురి ప్రొసీడింగ్ పత్రాలలో పేర్లు రాలేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున 30వ తేదీన మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు వర్జినల్ ప్రొసీడింగ్ పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇందులో పై నలుగురి పేర్లు రానందున కొంత నిరాశ చెందారు. బొమ్మన రేణుక అనే మహిళ కలెక్టర్ ని కలుస్తానని వెళ్లడం జరిగింది. ఇదే గ్రామానికి చెందిన కొందరు రాజకీయ నాయకులు కావాలని ఈ విషయాన్ని ప్రోటోకాల్ లేకుండా ఎలా ప్రొసీడింగ్ పత్రాలు ఇస్తారని, గ్రామస్తులను రెచ్చగొట్టి దాన్ని రాజకీయంగా వాడుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే రాబోయే కాలంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో చిల్లర చౌకబారు రాజకీయాలు చేస్తూ గ్రామంలో భయాందోళన వాతావరణం సృష్టిస్తున్నారు ఇదే గ్రామానికి చెందిన భోగం శ్రీనివాస్ మాజీ సర్పంచ్ బావ తన సొంత మైలేజీ కోసం తన స్వలాభం కోసమే కొంతమందిని రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకుంటున్నారాణి పలువురు ఆ పోయారు ఇప్పటికైనా నిజాలు తెలుసుకొని మాట్లాడాలని గ్రామంలోని రాజకీయ నాయకులకు డబ్బులు బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తెలిపారు.



# శ్రీనగర్ కాలనీలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది



**జనగామ టౌన్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య :** జనగామ జిల్లా కేంద్రంలో శ్రీనగర్ కాలనీలో విగ్నేశ్వరుని వద్ద స్థానిక బిజెపి సీనియర్ నాయకులు కాసుల శ్రీనివాస్ అనిత ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గూడ రాజ బోస్ మా శెట్టి గణేష్ నా రోజు శ్రీనివాస్ చారి జయపాల్ రెడ్డి నరేంద్ర చారి కాలనీ వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# కేసముద్రం మండల ఉత్తమ ఉపాధ్యాయులను ప్రకటించిన మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి

**కేసముద్రం, సెప్టెంబర్ 1:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి మండల ఉత్తమ ఉపాధ్యాయు లను, ఉద్యోగులను ప్రకటించారు. వీరికి ఈనెల 4 వ తేదీన మధ్యాహ్నం 2.00 గంటలకు సన్మాన కార్యక్రమం ఉంటుందని, సన్మాన గ్రహీతలు అందరు సకాలంలో హాజరు కావాలని ఆయన మనవి చేశారు.

**ఉత్తమ ఉపాధ్యాయులలో...**

1 బందెల రాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేసముద్రం స్టేషన్
2) బద్దెపురి అంజయ్య, స్కూల్ అసిస్టెంట్ పెనుగొండ హైస్కూల్
3) చీకటి వెంకట్రాం నర్సయ్య, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం విలేజ్ హైస్కూల్
4) గుంటి కుమార స్వామి, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం స్టేషన్
5) గుడిబోయిన గోపికృష్ణ, స్కూల్ అసిస్టెంట్ తాళ్ల పూసపల్లి హైస్కూల్
6) మాంకాలి యాకాంబరం, స్కూల్ అసిస్టెంట్ కల్వల హైస్కూల్
7) షేక్ మునీర్ అహ్మద్, ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. భవాని గడ్డ తండా
8) పోతుగంటి సరిత, ఎస్జీటీ ఎంపీయూపీఎస్ రంగాపురం
9) జె సువర్ణ, ఎస్జీటీ ఎంపీపీఎస్ మానసింగ్ తండా
10) జయ్యారపు స్వప్న, ఎస్జిటి ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీ
11) తాళ్లపెల్లి రమేష్, ఎస్జీటీ ఎంపీపీఎస్ చైతన్య నగర్
12) కడుదుల శ్రీధర్, ఎస్జిటి ఎంపీపీఎస్ చంద్రు తండా, వెంకటగిరి
13) సింగారపు ఉపేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ మాతృతండా
14) శివంగారి సురేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ ముత్యాలమ్మ తండా, మహమూద్ పట్నం
15) నలబోల రేవతి, ఎస్జిటి ఎంపీపీఎస్ దన్నసరి
16) బానోత్ హరికిషన్, ఎంపీపీఎస్ కాట్రపల్లి
17) అయిత ప్రణీత, ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్
18) సి.హెచ్ స్వరూప, ఎస్జీటీ ఎంపీపీఎస్ కల్వల
19) తమ్మె శ్రీనివాస్, ఎస్జిటి ఎంపీపీఎస్ క్యాంపు తండా
20) వెన్ను బిక్షపతి కంప్యూటర్ ఆపరేటర్, ఎం.ఆర్.సి కేసముద్రం 21) చీర మురళి, సిఆర్పి, ఉప్పరపల్లి కాంప్లెక్స్ తదితరులు ఉన్నారు.

# ఆక్రమణకు గురైన దళితుల భూములను పరిరక్షించాలని వినతి

**దేవరుప్పుల సెప్టెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని మాదాపురం గ్రామంలో సర్వే నెంబరు 18 లో గల భూమిని అక్రమంగా ఆక్రమించారని అక్కడ దళితులు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ దళితుల భూములను దళితులకు అప్పగించాలని, అక్రమంగా ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని, అక్కడి అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని, అధికారులు నిర్లక్ష్యం వీడి ఇక్కడ దళితులకు న్యాయం చేయాలని, దళితులు పేదల పక్షాన సిపిఎం అండగా ఉంటుందని, దళితుల భూమి విషయంలో జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఆ భూములను దళితులకు అప్పగించాలని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్, మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యురాలు సుమ, బాధితులు గుర్రం కొమురయ్య, గుర్రం అంజయ్య, గుర్రం రాములు, గుర్రం పూలమ్మ ,గుర్రం శాంతమ్మ, గుర్రం సారమ్మ, గుర్రం ఎల్లమ్మ, బేజాగం ఎల్లయ్య, బేజగం కొమురయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- పెన్షన్ అనేది బిక్ష కాదు- అది ఉద్యోగుల హక్కు.
- టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్...

**కేసముద్రం,సెప్టెంబర్ 1:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వలన సుమారు 35 సంవత్సరాలు ఉద్యోగం చేసిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పదవి విరమణ అనంతరం ఆర్థిక భద్రత,భరోసా కరువైందని, వారి భావి జీవితం గందరగోళంగా, అయోమయంగా మారిందని, ప్రభుత్వం దీనిని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వం లో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో, ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ స్కీం సెప్టెంబర్ ఒకటి 2004 తర్వాత నియామకం ఐన ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తిస్తుందని ఆయన అన్నారు. ప్రతినెలా ఉద్యోగి తన జీతంలో 10 శాతం ఇవ్వగా అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా జమ చేస్తుందని, ఈ నిధులను పెన్షన్ ఫండ్ మేనేజర్లు షేర్లు, బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు వంటి పెట్టుబడుల్లో వినియోగిస్తారని, ఇలా ఉద్యోగి, ప్రభుత్వం కలిపి పెట్టిన పెట్టుబడులపై వచ్చే లాభం ఆధారంగా ఉద్యోగులకు పెన్షన్ ఇస్తారని,కానీ ఇది గ్యారెంటీ కాదని అన్నారు. చట్ట సభలకు ఐదేళ్ల కాల పరిమితితో ఎన్నుకోబడు తున్న ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే, ఎంపీలకు మాత్రం ఎన్ని పదవులు అలంకరిస్తే అన్ని పెన్షన్లు కల్పించడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజా ప్రతినిధులకేమో ఐదేళ్ల కాలపరిమితికే పెన్షన్ కావాలి కాని 30 సంవత్సరాలు సేవ చేసిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు మాత్రం పాత పెన్షన్ అవసరం లేదా అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెన్షన్ అనేది ప్రభుత్వం ఇచ్చే బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు అని ఆయన ఉద్ఘాటించారు. ఇప్పటికైనా గత ఎన్నికలలో ప్రతిపక్ష నాయకుని హోదాలో సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం తనే ముఖ్యమంత్రి అయినందున తక్షణమే సిపిఎస్ రద్దుకై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి నరసింహ రాజు, కార్యదర్శి వీసం నర్స య్య, ఊట్కూరి ప్రణయ్ కుమార్, మోహన్ కృష్ణ, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు వెలమాల భాస్కర్, భూక్య శ్రీను, సురేష్ కుమార్,బిజయ్,కళ్లెం వీరారెడ్డి, స్వరూప, ఏ. రమాదేవి పాల్గొన్నారు.



# సహస్ర నామములతో గరిక పూజ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య :** టీం యువశక్తి వారియర్స్, అంబేద్కర్ నగర్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సహస్ర నామములతో గరిక పూజ నిర్వహించడం జరగింది. ఈ కార్యక్రమంలో టీం యువశక్తి వారియర్స్ సభ్యులు అన్నం సత్యపాల్, కాదునూరి హరీశ్, ఇట్టబోయిన సందీప్, ఆకుల సందీప్, సిరికొండ మహేష్, వడ్డాలపు జగదీష్, పొన్నాల కృష్ణ, కావేరి సందీప్, కొత్తపల్లి పరమేష్, బండపల్లి శ్రవణ్, యెడ్ల క్రాంతి, కావటి అశోక్, పుట్ట నరేష్, కొత్తపల్లి వినయ్, దేగల శ్రీకాంత్, వడ్డాలపు దీపక్, వడ్డాలపు కార్తీక్, వడ్డాలపు లిఖిత్, జనగాం ప్రశాంత్, పెద్ది రాజు, వడ్డాలపు నితీష్, అజయ్ మరియు వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, చిగురు మాధవ్ కుమార్, అన్నం వాసు, వడ్డాలపు రాము, శ్యామ్, హరికృష్ణ, పిట్టల నరేందర్, పేర్ని స్వరూప రామాంజనేయులు, అర్చకులు మయోజు ప్రవీణ్ కుమార్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి..



**ఆత్మకూరు సెప్టెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండలం గూడెప్పాడు గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన పరికి రాజయ్య,ఎంబటి వీరక్క,మేక బుచ్చమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న భీరం కొమురారెడ్డి ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ ఏఎంసి చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం సరూప సాంబయ్య మాజీ ఎంపిటిసి బీరం రజనీకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులున్నారు.

# అక్షర యూత్ ఆధ్వర్యంలో ‘అన్న ప్రసాద వితరణ”



**పెద్దవంగర సెప్టెంబర్ 1, (సూర్య న్యూస్ )** పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సాహాలలో భాగంగా అక్షర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటామని, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లికార్జున చారి, మల్లేష్, యాకన్న, అశోక్, కృష్ణమూర్తి, యూత్ సభ్యులు జినుకల మల్లేష్, బొల్లు కుమార్ బొల్లు మహేందర్ కేశబోయిన అజయ్, బొల్లు బీరన్న, చింటూ, ప్రశాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.